# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 12

గురువారం, 16 జనవరి, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## రేపు సింగపూర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 15: సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యట నకు బయలుదేరి వెళ్లనున్నారు. ఈ నెల 17 నుంచి 24 వరకు ఆయన విదేశాల్లో పర్యటించనున్నారు. ఈమేరకు సీఎం షెడ్యూల్ ఖరారైంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. ఈ నెల 16న రాత్రి 9.50 గంటలకు ఢిల్లీ ఎయిర్‌పోర్టు నుంచి బయలు దేరి 17న ఉదయం 6 గంటలకు సింగపూర్‌లోని చాంగీ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. సింగపూర్‌లో మూడు రోజుల పర్యటన అనంతరం, ఈ నెల 20న తెల్లవారుజామున సింగపూర్ నుంచి బయలుదేరి జూరిచ్ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడ రెండు రో జుల పాటు దావోస్ సదస్సులో సీఎం పాల్గొననున్నారు. జూరిచ్ పర్యటన అనంతరం 23న రాత్రి దుబాయ్‌కి వెళ్లనున్నారు. దుబాయ్‌లో ఒక రోజు పర్య టన తర్వాత 24న ఉదయం 8.25 గంటలకు హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు.




# కేటీఆర్‌కు ఎదురుదెబ్బ!

### సుప్రీంలోనూ బెడిసికొట్టిన ఫార్ములా

### క్వాష్ పిటిషన్ కొట్టివేత.. పిటిషన్ ఉపసంహరణకు అనుమతి

హైదరాబాద్, జనవరి 15: ఫార్ములా ఈ-రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు సుప్రీ కోర్టులో చుక్కెదురైంది. హైకోర్టులో దాఖలుచేసిన క్వాష్ పిటిషన్‌ను కొట్టేయ డంతో సుప్రీం కోర్టును ఆశ్రయించినప్పటికీ ఉపశమనం లభించలేదు. ఏసీబీ నమోదుచేసిన కేసును కొట్టేయాలన్న కేటీఆర్ అభ్యర్థనను సుప్రీం కోర్టు తోసిపుచ్చింది. ఏ దశలోనూ కేటీఆర్ ఎఫ్ఐఆర్‌ను కొట్టేసేందుకు సుప్రీం కోర్టు సమ్మతించలేదు. లలితకుమారి, చరణ్ సింగ్ కేసుల్లో ఘటన జరిగిన చాలా కాలానికి నిందితులపై కేసు నమోదు చేయడానికి వీల్లేదంటూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులను ఉదహరించినప్పటికీ అవి కేసును కొట్టేసేందుకు ప్రామాణికం కాదని తేల్చిచెప్పింది. నేరపూరిత ప్రవర్తనకు పాల్పడిన ట్లుగా అభియోగాలు లేనప్పుడు తనపై అవినీతి నిరోధక చట్టంలోని 13(1) (ఎ) సెక్షన్ కింద కేసు పెట్టడానికి వీల్లేదన్న వాదనను సైతం తోసిపుచ్చింది. ఫార్ములా ఈ-రేసు ఒప్పందం చేసుకున్న సంస్థ, హెచ్ఎండీఏ ఇక్కడే ఉన్నాయని, వాళ్లపై కేసు పెట్టకుండా ఆనాటి మంత్రిగా ఉన్న పిటిషనర్ కేటీఆర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం చెల్లదంటూ చేసిన వాదనను కూడా కొట్టివేసింది. ఒక్క రూపాయి కూడా పిటిషనర్ కేటీఆర్ తీసుకోనప్పుడు, ఒక్క రూపాయి కూడా మంత్రి గా కేటీఆర్ చెల్లించనప్పుడు అవినీతికి పాల్పడ్డారంటూ ఫిర్యాదు ఆధారంగా ఏసీబీ 24 గంటల్లోగా ఎలాంటి దర్యాప్తు - మిగతా 2వ పేజీలో


> **ప్రభుత్వ ఉద్యోగి అవినీతిపరుడా? కాదా? అంటే.. చెరువులో ఉన్న చేప నీళ్లు తాగుతుందా? లేదా? అన్నట్లు ఉంటుంది.**
> **- జస్టిస్ బేలా ఎం త్రివేది**

# అభివృద్ధిపై బీజేపీ నజర్

### తెలంగాణకు వరుస కానుకలు! నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు

### ఇప్పటికే కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ.. హైదరాబాద్‌లో రీజినల్ రింగ్ రోడ్డు

## భవిష్యత్‌లో రీజినల్ రింగ్ రైల్ ప్రాజెక్టు?



హైదరాబాద్, జనవరి 15: తెలంగాణ అభివృద్ధిపై ప్రత్యేకం గా దృష్టి సారించి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలవడమే లక్ష్యంగా బీజేపీ నేతలు వ్యూహాలు పన్నుతున్నారు. రాష్ట్రంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా బీజేపీ తన ఉనికిని చాటు కునే ప్రయ త్నం చేస్తోంది. వివిధ రైల్వే, రోడ్డు ప్రాజెక్టులను ఇప్పటికే అందిం చింది. ఎవరూ ఊహించని విధంగా జాతీయ పసుపు బోర్డును తెలంగాణకు సం క్రాంతి కానుకగా ఇచ్చిన కేంద్రం.. తెలంగాణకు ఇది ప్రధాని మోదీ బహుమతిగా ప్రకటించింది. పసుపుతో పట్టు సాధించేందుకు బీజేపీ కసరత్తు ప్రారంభించింది.

**టార్గెట్ తెలంగాణ..:** కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ.. తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించింది. తెలంగాణలో ఇప్పటికే 8 అసెంబ్లీ, అంతే సంఖ్యలో ఎంపీ సీట్లతో సత్తా చాటిన కమలం పార్టీ.. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆ సంఖ్యను అధికార పీఠంవైపు మళ్లించేలా ఇప్పటి నుంచే కసరత్తు ప్రారంభించింది. ఇప్పటికే రాష్ట్రానికి ఆర్ఆర్ఆర్ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం త్వరలోనే రీజినల్ రింగ్ రైల్ ప్రాజెక్టును కూడా ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని తెలుస్తోంది. దేశంలో ఇలాంటి రైల్వే ప్రాజె క్టు ఇప్పటి వరకు ఏ రాష్ట్రంలోనూ లేదు. తెలంగాణకు ఇస్తే మాత్రం అదో పెద్ద అచీవ్‌మెంట్ అవుతుంది. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం అడుగుతున్న జాతీయ రహదారుల ప్రాజెక్టులను దాదాపుగా మంజూరు చేస్తూ వస్తున్నారు. రాష్ట్ర రహదారులను కూడా జాతీయ రహదారులుగా మార్చేందుకు కేంద్రం అంగీకరిస్తోంది. దీనికి తోడు అనేక కొత్త రైల్వే ప్రాజెక్టులను సైతం రాష్ట్రానికి మంజూరు చేస్తున్నారు. హైదరాబాద్, కాచిగూడ, సికింద్రాబాద్, చర్లపల్లి సహా 40 రైల్వే స్టేషన్ల అభివృద్ధికి రూ. 2వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీని సైతం కేంద్రం ఇచ్చింది. దీంతో తెలంగాణకు ఊహించని విధంగా ప్రాజెక్టులు కేంద్రం నుంచి తరలివస్తున్నాయి. భవిష్యత్తులో తెలంగాణలో అధికారం చేజిక్కించుకునే లక్ష్యంతోనే బడ్జెట్ కేటాయిం పులు లభిస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

**ఇవ్వమంటే ఇవ్వం అంటూ..**

మొదట కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వమంటే ఇవ్వమని పార్లమెంట్ సాక్షిగా చెప్పింది ఎన్డీఏ సర్కారు. దీంతో కోచ్ ఫ్యాక్టరీ రాదని ఇక్కడి ప్రజలు, రాజకీయ నాయకులు భావించారు. ఆ తర్వాత ఎవరూ ఊహించని విధంగా వ్యాగన్ వర్క్‌షాపును కాస్త కోచ్ ఫ్యాక్టరీగా మారుస్తూ నిర్ణయం తీసుకుంది. ఇదే సీన్ నిజామాబాద్‌లోనూ రిపీట్ అయ్యింది. అక్కడ పసుపు బోర్డును ఇవ్వలేమని పేర్కొంటూ మొదట స్పైసెస్ బోర్డు రీజినల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఇది నిజామాబాద్ ఎంపీ అర్వింద్‌కే కాదు తెలంగాణ బీజేపీకే శరాఘాతంగా మారుతుందని అంతా - మిగతా 2వ పేజీలో



# తుమ్మల ✕ ధర్మపురి

- రాష్ట్ర మంత్రి, బీజేపీ ఎంపీ మధ్య పసుపు బోర్డు క్రెడిట్ వార్
- రాష్ట్రం లేఖల వల్లే బోర్డు వచ్చిందన్న తుమ్మలపై అర్వింద్ ఫైర్
- వయసు మీదపడ్డా ఆయనకు చిలిపి చేష్టలు పోలేదంటూ వ్యాఖ్య
- బండి చక్రంపై వాలిన ఈగ ఆ చక్రాన్ని తిప్పినట్టా అని ఎద్దేవా
- ఇంత దిగజారుడు భాషనా? సభ్యత కాదని తుమ్మల సీరియస్

హైదరాబాద్/న్యూఢిల్లీ/ఖమ్మం, జనవరి 15: జాతీయ పసుపు బోర్డు ప్రారంభం నేపథ్యంలో కాంగ్రెస-బీజేపీల మధ్య క్రెడిట్ వార్ మొదలైంది.. తమ - 2వ పేజీలో

# బనకచర్ల ప్రాజెక్టు అభ్యంతరకరమే!

> **జల్‌శక్తి మంత్రి, ఏపీ సీఎం, యాజమాన్య బోర్డులకు లేఖలు**
> **నీటి కేటాయింపుల విషయంలో మరింత బలంగా వాదించాలి**
> **ఢిల్లీలో నీటిపారుదల శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



హైదరాబాద్, జనవరి 15: తెలంగాణకు అంతరాష్ట్ర నదీ జలాల వివాద చట్టం (ఐఎస్ఆర్‌డబ్ల్యూడీఏ)-1956 సెక్షన్ 3 ప్రకారం నీటి కేటాయింపులు చేపట్టాలనే విషయంపై కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్-2 (కేడబ్ల్యూడీటీ-2) ఎదుట బలమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం (ఏపీఆర్ఏ)-2014లోని సెక్షన్ 89 ప్రకారం ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులు చేపట్టాల్సి ఉం టుందన్నారు. ఏపీఆర్ఏ ప్రకారం ఏర్పాటైన అపెక్స్ కౌన్సిల్ సైతం సెక్షన్ 3 ఆధారంగా నీటి పంపకాలు రెండు రాష్ట్రాల మధ్య చేపట్టాలని సూచించిందని సీఎం తెలిపారు. కేడ బ్ల్యూడీటీ-2 తర్వాతి విధివిధానాలపై (ఫర్‌దర్ టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్) ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించినా అత్యున్నత న్యాయస్థానం ఎటువంటి స్టే ఇవ్వని విషయాన్ని సీఎం గుర్తుచేశారు. రాష్ట్ర నీటి పారుదల శాఖపై సీఎం.. ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో బుధవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. సమీక్షలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సీఎం ప్రధాన కార్యదర్శి వి. శేషాద్రి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటి పారుదల శాఖ) ఆదిత్యనాథ్ దాస్, నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా తదితరులు పాల్గొన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు చేపట్టడంపై కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడితో పాటు గోదావరి, కృష్ణా నది యాజ మాన్య బోర్డులకు (జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ) తెలంగాణ తరఫున అభ్యంతరాలు తెలుపుతూ లేఖలు రాయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల్లో ఏ రాష్ట్రమైనా ఏ నదిపైనైనా ప్రాజెక్టు నిర్మించాలంటే జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీలతో పాటు పొరుగు రాష్ట్రానికి సమాచారం ఇవ్వాలనే విషయాన్ని లేఖల్లో ప్రస్తావించాలని సీఎం సూచించారు. పోలవరం ప్రాజెక్టుతో భద్రాచలం ముంపు విషయంపై - మిగతా 2వ పేజీలో



# పీసీసీ కార్యవర్గం నెలాఖరులోగా

### నామినేటెడ్ పదవులు కూడా భర్తీ చేయాలి

### ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సూచన

### కాంగ్రెస్ రాష్ట్ర ముఖ్యనేతలకు దిశానిర్దేశం

హైదరాబాద్, జనవరి 15: పీసీసీ కార్యవర్గంతో పాటు ఇప్పటి వరకు భర్తీ చేయకుండా మిగిలిపోయిన నామినేటెడ్ పదవులను ఈ నెలాఖరులోగా భర్తీ చేయాలని ఏఐసీసీ ప్రధాన కార్యద ర్శి, కాంగ్రెస్ పార్టీ సంస్థాగత వ్యవహారాల ఇన్‌చార్జి కేసీ వేణుగోపాల్ సూచించారు. పార్టీ కోసం పని చేసే వారికే పదవుల్లో స్థానం కల్పించాలని, డీసీసీ అధ్యక్షులు, ఇతర పదవు ల నియామకంలో న్యాయం చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య నేతలకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఢిల్లీ కేసీ వేణుగోపాల్ నివాసంలో దాదాపు రెండు గంటల పాటు జరిగిన కీలక సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి పాటు మంత్రులు పాల్గొన్నారు. సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన అంశాలతో పాటు ఏడాదిలో ప్రభుత్వ పనితీరు, - మిగతా 2వ పేజీలో

# అభివృద్ధిపై బీజేపీ నజర్

(మొదటి పేజీ తరువాయి)

భావించారు. సీన్ కట్ చేస్తే స్పైసెస్ రీజినల్ కార్యాలయం పోయి జాతీయ పసుపు బోర్డు కూడా ఏర్పాటయ్యింది. ఓ సాధారణ బీజేపీ కార్యకర్తను ఈ బోర్డుకు చైర్మన్‌గా నియమించడం గమనార్హం.

**తెలంగాణపై ప్రత్యేక దృష్టి..**

2014లో టీడీపీతో పొత్తు పెట్టుకున్న బీజేపీ అనంతరం ఒంటరి పోరుకు ప్రాధాన్యమిచ్చి ఎన్నికల్లో బలాన్ని పెంచుకుంటూ వస్తోంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 6 శాతం ఓట్లతో ఒక్క సీటే గెలిచిన బీజేపీ, 5 నెలల వ్యవధిలో జరిగిన 2019 పార్లమెంట్ ఎన్నికల్లో 19 శాతం ఓట్లతో 4 స్థానాల్లో గెలిచింది. తర్వాత జరిగిన జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఊహించని విధంగా గణనీయమైన సీట్లు సాధించి, హుజురాబాద్, దుబ్బాక ఉప ఎన్నికల్లో గెలిచి ప్రత్యామ్నాయ పార్టీగా ఎదిగింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సంస్థాగత సమస్యలతో 13 శాతం ఓట్లతో 8 స్థానాలకే పరిమితమైంది. 6 నెలల వ్యవధిలో జరిగిన 2024 లోక్‌సభ ఎన్నికల్లో 35 శాతం ఓట్లతో 8 స్థానాల్లో గెలిచింది. బీఆర్ఎస్, ఎంఐఎం, కాంగ్రెస్ ఎన్ని ప్రయత్నాలు చేసినా రాష్ట్రంలో ఎవరున్నా.. ఢిల్లీలో మోదీయే ఉండాలనే లక్ష్యంతో ప్రజలు తీర్పు ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో 35 శాతం ఓట్లు పొందిన బీజేపీకి ఇప్పుడు బీఆర్ఎస్ బలహీనపడడం ఒక మంచి అవకాశంగా చూస్తోంది. 8 స్థానాల్లో గెలిచిన పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోకి వచ్చే 56 అసెంబ్లీ సెగ్మెంట్లలో కూడా పార్టీ బలోపేతానికి ఎంపీలు కృషి చేస్తే సగం సీట్లలో పార్టీ పటిష్టపడినట్లే. గెలిచిన 8 మంది ఎంపీలు, రెండో స్థానంలో నిలిచిన మరో ఏడుగురు ఎంపీ అభ్యర్థులతో పాటు ఇప్పటికే ఉన్న 8 మంది ఎమ్మెల్యేలు కూడా కలిసికట్టుగా పార్టీని బలోపేతం చేసేలా అధిష్ఠానం వ్యూహాలు రూపొందిస్తున్నది. అధిష్ఠానం రాష్ట్రానికి తాయిలాలు ప్రకటిస్తే రాబోయే ఎన్నికల్లో తాము ప్రచారం చేసుకునేందుకే కాకుండా ప్రజల్లోనూ విశ్వాసం ఏర్పడుతుందని పార్టీ నేతలు చెప్తున్నారు.

# పీసీసీ కార్యవర్గం నెలాఖరులోగా

(మొదటి పేజీ తరువాయి)

స్థానిక సంస్థల ఎన్నికలు, జీహెచ్ఎంసీ ఎన్నికలపై చర్చ జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లే ముందు.. రాష్ట్రంలోని రెండు ప్రధాన అంశాలను పరిష్కరించి ముందుకెళ్లాలనే అభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కుల గణన చేసిన విషయాన్ని సమావేశంలో చర్చకు వచ్చినట్లు తెలిసింది. ఇక రాష్ట్రంలో మరో ప్రధానమైన డిమాండ్ ఎస్సీ వర్గీకరణను కూడా అమలు చేయాలని అభిప్రాయానికి వచ్చారు. ఆరు గ్యారెంటీల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఇంకా అమలు చేయాల్సిన పథకాలపై చర్చించారు. ఇప్పటివరకు అమలు చేయని వాటిని త్వరగా ప్రారంభించాలని ఆయన సూచించారు.

**మంత్రుల పనితీరుపై చర్చ..**

ఈ సమావేశంలో మంత్రులకు సంబంధించిన శాఖలపై సైతం చర్చించినట్లు తెలిసింది. కొందరు మంత్రుల పనితీరు బాగా లేదని, వారు తమ విధానాలను మార్చుకోవాలని ఇటీవలే గాంధీభవన్‌లో జరిగిన రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో కేసీ వేణుగోపాల్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఇదే అంశాన్ని కేసీ వేణుగోపాల్ మరోసారి ప్రస్తావించినట్లు సమాచారం. తెలంగాణలో రాహుల్‌గాంధీ హాజరయ్యే సంవిధాన్ సభను విజయవంతం చేయాలని సూచించారు. రాహుల్‌గాంధీ సమయాన్ని బట్టి ఫిబ్రవరి మొదటి వారం లేదా రెండో వారంలో నిర్వహించాలని నిర్ణయానికి వచ్చారు.

**మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం, సీఎం నిర్ణయం**

ఈ నెలాఖరులో నామినేటెడ్ పదవులు, పీసీసీ కార్యవర్గం భర్తీ చేయాలని నిర్ణయించినట్లు పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ తెలిపారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడు తూ.. మంత్రి వర్గ విస్తరణ, మార్పులు, చేర్పులపై పార్టీ అధిష్ఠానం, సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకుంటారని తెలిపా రు. రాజ్యాంగ పరిరక్షణ (సంవిధాన్ బచావో) ర్యాలీని సూర్యాపేట లేదా ఖమ్మంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనరసింహ, సీతక్క, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

– పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్

# హైకోర్టు తాత్కాలిక సీజేగా జస్టిస్ సుజయ్‌పాల్



**హైదరాబాద్, జనవరి 15:** హైకోర్టు సీజే జస్టిస్ ఆలోక్ అరాధేను బాంబే హైకోర్టు సీజేగా బది లీ చేస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ఉత్త ర్వులు జారీ చేశా రు. ఈ నేపథ్యంలో రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి బాధ్యతలను జస్టిస్ సుజయ్‌పాల్‌కు అప్పగించారు. జస్టిస్ సుజయ్‌పాల్ 1964 జూన్ 21న జన్మించారు. మధ్య ప్రదేశ్ జబల్‌పూర్ లోని రాణిదుర్గావతి యూనివర్సిటీలో ఎల్ఎల్బీ, పీజీ పూర్తి చేశారు. 1990లో మధ్యప్రదేశ్ బార్ కౌన్సిల్లో ఎన్‌రోల్ అయ్యారు. సివిల్, రాజ్యాంగ, పారిశ్రామిక వివాదాలు, సర్వీసు కేసుల్లో ప్రావీణ్యం ఉంది. 2011లో మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. గత ఏడాది మార్చి 26న తెలంగాణ హైకోర్టుకు బదిలీపై వచ్చారు. ప్రస్తుతం సీనియర్ న్యాయమూర్తి అయిన జస్టిస్ సుజయ్‌పాల్‌కు ప్రధాన న్యాయమూర్తి బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# జగిత్యాల ఎమ్మెల్యే నాపై దాడి చేశారు!

## నేను ఎవరిపైనా దాడి చేయలేదు.. ప్రెస్‌మీట్‌లో పాడి కౌశిక్‌రెడ్డి



**హైదరాబాద్, జనవరి 15:** 'కరీంనగర్ కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా సమీక్షా సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కూమార్ నాపై దాడి చేశారు. నేను ఆయనపై దాడి చేయలేదు' అని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆరోపిం చారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బుధవారం కోరుట్ల డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కుమార్‌తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడా రు. తాను ఎవరి పైనా దాడి చేయలేదని ఆయన తెలిపారు.

**ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి బెయిల్: కరీంనగర్:** కరీంనగర్ కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతుండగా ఆయన్ను అడ్డుకుని, దాడికి పాల్పడ్డారని నమోదైన కేసుల్లో అరెస్టయిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి మంగళవారం కరీంనగర్ రెండో అదనపు జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ బెయిల్ మంజూరు చేశారు.

**మరో కేసులో నోటీసులు:** బాంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ విధులను అడ్డుకున్న కేసులో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి విచారణకు హాజరు కావాలని బుధవారం మాసబ్ ట్యాంక్ పోలీసులు ఎమ్మెల్యేకు నోటీసులు జారీ చేశారు. అయితే.. గురువారం తాను కరీంనగర్ కోర్టుకు హాజరుకావాల్సి ఉండగా.. ఈ నెల 16కు బదులుగా, 17న విచారణకు హాజరవుతానని ఎమ్మెల్యే కోరినట్లు తెలిసింది.

# 4 పథకాలకు 45 వేల కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

చేయకుండానే ఎఫ్ఐఆర్ నమోదు చేయడం చెల్లదన్న వాదన సైతం వీగిపోయింది. ఒక దశలో ధర్మాసనం కల్పించుకుని, 'అధికారుల అవినీతి.. చెరువులో చేపలు నీళ్లు తాగుతాయా..?' అన్నట్టుందని ఘాటు వ్యాఖ్య చేసింది. ఎఫ్ఐఆర్ నమోదుచేసిన 24 గంటల్లోనే హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశారా అని నిలదీసింది. పిటిషన్ ఉపసంహరణకు అనుమతిస్తే తిరిగి హైకోర్టుకు వెళతామని న్యాయ వాది కోరగా, అందుకు కూడా సుప్రీం అంగీకరించలేదు. కేటీఆర్ న్యాయవాది పలుసా ర్లు విజ్ఞప్తి చేసిన తర్వాత పిటిషన్‌ను ఉపసంహరించుకునేందుకు అనుమతి మాత్రమే ఇచ్చింది. తిరిగి తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేసుకునేందుకు కేటీఆర్‌కు అనుమతివ్వ లేదు. కనీసం అప్పీల్‌ను పిటిషనర్ ఉపసంహరించుకునేందుకు అనుమతి ఇవ్వాలని కేటీఆర్ తరఫు న్యాయవాది పలుమార్లు కోరారు. దీనికి ప్రభుత్వం తరఫున న్యాయవాది తీవ్ర అభ్యంతరం చెప్పారు. సుప్రీం కోర్టు కూడా 'మీకు (కేటీఆర్) ఆ స్వేచ్ఛ లేదు..' అని వ్యాఖ్యానించింది. పిటిషన్‌లోని పత్రాలు సరిగ్గా లేకపోయినా, సాంకేతికంగా ఏమైనా లోటుపాట్లు ఉన్నా పిటిషన్ ఉపసంహరణ స్వేచ్ఛ పిటిషనర్‌కు ఉంటుందని గుర్తు చేసింది. పలుసార్లు కేటీఆర్ న్యాయవాది కోరడంతో పిటిషన్ ఉపసంహరణకు అనుమతిస్తూనే అప్పీల్ వ్యాజ్యాన్ని కొట్టివేస్తూ సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బేలా ఎం. త్రివేది, జస్టిస్ ప్రసన్న బి. వరాలే లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం బుధవారం తీర్పు వెలువరించింది. తొలుత పిటిషనర్ కేటీఆర్ తరఫున సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది ఆర్యమ సుందరం వాదిస్తూ, తెలంగాణ రాష్ట్ర సర్కార్ కక్షపూరితంగా, రాజకీయ దురుద్దేశంతో, ఏకపక్షంగా ఫార్ములా ఈ రేసులో అక్రమాలు జరిగాయంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ద్వారా కేసు నమోదు చేసిందన్నారు. నిధుల దుర్వినియోగం అనేదే లేదని, అయినా అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 13(1)(ఎ) కింద కేసు నమోదు చేయడానికి వీల్లేదన్నారు. ఒక్క రూపాయి కూడా పిటిషనర్ కేటీఆర్‌కు చెల్లించనప్పుడు ఆ సెక్షన్ కింద ఏసీబీ ఎఫ్ఐఆర్ ఎలా చెబుతుందని నిలదీశారు. ఒక్క నయాపైసా లావాదేవీలతో పిటిషనర్‌కు సంబంధం లేనప్పుడు అవినీతి జరిగిపోయిందని ముందే ఒక నిర్ణయానికి ఎలా వస్తారని నిగ్గదీశారు. ప్రభుత్వం చెప్పినట్లుగా అభియోగాలన్నీ కాసేపు నిజమేనని అనుకున్నప్పుడు నిధులు పొందిన సంస్థను గానీ, ఒప్పందం చేసుకున్న హెచ్ఎండీఏను గానీ నిందితులుగా ఎందుకు చేర్చలేదనే ప్రశ్నను సంధించారు. విదేశీ సంస్థకు నిధుల చెల్లింపులు, ఆర్థిక శాఖ అనుమతి లేకుండా రూ.54 కోట్ల చెల్లింపులు జరిగాయనే అభియోగానికి, సదరు 13(1)(ఎ) సెక్షన్‌ను ఏవిధంగా సంబంధమో అర్థం కావడం లేదన్నారు. ఫార్ములా ఈ-రేసు నిర్వహణ వల్ల ప్రభుతానికి రూ.700 కోట్ల మేరకు లబ్ధి చేకూరిన విషయానికి పాలక ప్రభువులు తిలోదకాలు ఇచ్చేశారని తప్పుపట్టారు. ఏ విధంగా చూసినా, ఒకవేళ తప్పుడు కుట్ర కేసులోని ఆరోపణలు నిజమేనని అనుకున్నా కూడా పీసీ యాక్ట్ సెక్షన్ 13(1) (ఎ) సెక్షన్ కింద కేసు పెట్టడానికి నేరపూరిత ప్రవర్తన పిటిషనర్‌కు ఎక్కడా లేదన్నారు. ఒక్క ఆధారం ఏసీబీ దగ్గర లేకపోయినప్పటికీ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న పిటిషనర్ కేటీఆర్‌ను ఇబ్బందులకు గురిచేయాలనే ప్రభుత్వ దురుద్దేశమన్నారు. స్పాన్సర్స్ వెళ్లిపోవడంతో ప్రభుత్వానికి ఆర్థికంగా నష్టం రాకూడదనే ఆనాటి మంత్రి హోదాలో పిటిషనర్ చొరవ తీసుకుని ఫార్ములా ఈ రేసు కొనసాగేలా చేయడమే నేరమా అని ప్రశ్నించారు. ఒక్కసారి ఎఫ్ఐఆర్‌ను చూస్తే అన్నీ అర్థం అవుతాయన్నారు. అవినీతిని ఉందం టూ వర్తించని 13(1)(ఎ) సెక్షన్ కింద కేసు నమోదు చెల్లదన్నారు.

**తప్పు చేయలేదని ఎలా చెబుతారు..**

డిసెంబర్ 18న కేసు ఫైల్ అయితే.. 24 గంటల్లోనే ఎఫ్ఐఆర్‌ను కొట్టేయాలని కేటీఆర్ కోర్టును ఆశ్రయించారని ప్రభుత్వ తరఫు సీనియర్ అడ్వొకేట్ ముకుల్ రోహిత్గి వాదించారు. వెంటనే ప్రొటెక్షన్ తెచ్చుకున్నారని చెప్పారు. దర్యాప్తు చేసేందుకు టైం ఇవ్వకుండానే.. తప్పు చేయలేదని ఎలా చెబుతారని ప్రశ్నించారు. దీనిపై సుందరం వాది స్తూ.. హెచ్ఎండీఏ సాయంత్రం 5:30కు కంప్లైంట్ చేస్తే, మరుసటి రోజు ఉదయమే ఎఫ్ఐఆర్ నమోదు చేశారని వాదించారు. లీడర్ ఆఫ్ అపోజిషన్‌ను అరెస్ట్ చేయాలని, ఇబ్బంది పెట్టాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉందని ఆరోపించారు. అందువల్లే తాము కోర్టుకు వచ్చామన్నారు. పీసీ యాక్ట్ ప్రకా రం చరణ్ సింగ్ దాఖలైన కేసులో ఆచితూచి వ్యవహరించి, ఎఫ్ఐఆర్ ఫైల్ చేయాలని గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను ఉటంకించారు. ఇందుకు రోహిత్గి బదులిస్తూ.. ఈ కేసు వ్యవహారంలో గవర్నర్ అనుమతి తీసుకున్నామని తెలిపారు. గవర్నర్ అన్ని అంశాలను పరిశీలించిన తర్వాతే అనుమతి ఇచ్చారని కోర్టుకు నివేదించారు. మధ్యలో జస్టిస్ బేలా ఎం త్రివేది స్పంది స్తూ.. ఈ ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేసేందుకు చరణ్ సింగ్ కేసు ఉదాహరణగా తీసుకోలేమని స్పష్టంచేశారు.

**ఎఫ్ఐఆర్‌ను కొట్టేయాలని ఎలా కోరతారు?**

నిజానిజాలు తేలాలంటే ఇది విధానమే కాదని సుందరం అన్నారు. లీలావతి, చరణ్ సింగ్ కేసుల్లో సుప్రీం కోర్టు జారీ చేసిన తీర్పులకు విరుద్ధంగా ఫార్ములా ఈ రేసులో తీవ్ర జాప్యంతో ఏసీబీ కేసు నమోదు చేసిందన్నారు. పీసీ యాక్ట్ కింద కేసు నమోదులో జాప్యం జరిగితే ఆచితూచి వ్యవహరించాలన్న సుప్రీం కోర్టు మార్గదర్శకాలను ఉల్లంఘించారన్నారు. గత డిసెంబర్ 18న సాయంత్రం 5.30 గంటలకు ఫిర్యాదు అందితే, ఆ తర్వాత రోజునే ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేయడం చెల్లదన్నారు. ఫిర్యాదు అందాక ఎలాంటి దర్యాప్తు చేయకుండానే ఆఘమేఘాలపై కేసు నమోదు చేశారన్నారు. ఇలా చేయడం చరణ్ సింగ్, లీలావతి కేసుల్లో సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పులను కాలరాయడమేనని చెప్పారు. ఈ కారణంగా కేసును కొట్టేయాలని లేదని న్యాయమూర్తి జస్టిస్ త్రివేది అన్నారు. ఈ దశలో ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహిత్గీ కల్పించుకుని, హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసి కొంతకాలం మధ్యంతర ఉత్తర్వులు పొందారని చెప్పారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసిన 24 గంటల్లోనే హైకోర్టు వెళ్లి మధ్యంతర ఉత్తర్వులు పొందారని చెప్పారు. ఎఫ్ఐఆర్ దశలో కేసు విచారణ జరగకుండా కొట్టేయాలని పిటిషనర్ కోరడం చట్ట వ్యతిరేకమ న్నారు. చరణ్ సింగ్ మరో కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు ఈ కేసులో వర్తించవన్నారు.

ఫార్ములా ఈ- రేసు అక్రమాలపై సమాచారం అందాక అధికారులు లోతుగా పరిశీలన, అధ్యయనం చేశాక ఒక నిర్ధారణకు వచ్చారని, ఆ తర్వాత గవర్నర్ నుంచి చట్ట ప్రకారం అనుమతి పొందాకే ఏసీబీ కేసు నమోదు చేసిందన్నారు. రేసింగ్ పేరుతో ఇష్టానుసారంగా డబ్బు చెల్లింపులు జరిపి, ఆపై అదేదో ప్రజాశ్రేయస్సు కోసమన్నట్లుగా చెప్పుకోడానికి వీల్లేదన్నారు. ఏసీబీ లోతుగా దర్యాప్తు చేసి చెల్లించిన నిధులు ఎక్కడికి వెళ్లాయో, ఆక్కడి నుంచి ఇంకెవరికి ముట్టాయో తేలాల్సివుందన్నారు. పిటిషన్‌ను వాపస్ తీసు కునేందుకు కూడా వీల్లేదని, సుప్రీంకోర్టు తగిన ఉత్తర్వులు జారీచేయాలని కోరారు. ఇరుపక్షాల వాదనల తర్వాత సుప్రీం కోర్టు, కేటీఆర్ న్యాయవాది వినతి మేరకు పిటిషన్ ఉపసంహరణకు అనుమతిస్తూనే ఆయన వేసిన ఎస్ఎల్పీని కొట్టివేస్తూ తుది తీర్పు వెలువరించింది. సుప్రీంకోర్టు వెలువరించిన తాజా తీర్పులో ఏసీబీ ఫార్ములా ఈ-రేసుపై దర్యాప్తునకు న్యాయపరంగా అడ్డంకులు అన్నీ తొలగిపోయినట్లయ్యింది. ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తునకు కూడా అవరోధాలు లేనట్లేనని న్యాయ నిపుణులు చెబుతున్నారు. ఫార్ములా ఈ- రేసు లో మొదటి నిందితుడిగా కేటీఆర్ కేసు విచారణను ఎదుర్కొనడమే మిగిలిన ఏకైక మార్గమని రాజకీయ పండితులు చెబుతున్నారు.

**చెరువులోని చేప నీళ్లు తాగుతుందా? లేదా?**

విదేశీ నిధుల చెల్లింపుల నిబంధనలు పాటించలేదని, ఆర్బీఐ అనుమతి పొందలేదన్న ఆరోపణలు కాసేపు నిజమే అని ఒప్పుకుంటే, అవి అవినీతి నిరోధక చట్టం 13(1)(ఏ) కిందకు రాదని సుందరం అన్నారు. కాబట్టి ఏసీబీ దర్యాప్తు చెల్లదన్నారు. మరోసారి జస్టిస్ బేలా ఎం త్రివేది జోక్యం చేసుకొని కీలక కామెంట్స్ చేశారు. 'ప్రభుత్వ ఉద్యోగి అవినీతిపరుడా? కాదా? అంటే.. చెరువులో ఉన్న చేప నీళ్లు తాగుతుందా? లేదా? అన్నట్లు ఉంటుంది' అని అన్నారు.

# తుమ్మల × ధర్మపురి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం లేఖ రాయడం వల్లే పసుపు బోర్డు ఏర్పాటు సాధ్యమైందని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తుమ్మలకు వయసు మీద పడ్డా చిలిపి చేష్టలు పోలేదన్నారు. ఆయన్ను బండి చక్రంపై వాలిన ఈగతో పోల్చారు. దీనిపై తుమ్మల తీవ్రంగా స్పందించారు. అర్వింద్ వ్యాఖ్యలు అభ్యంతర కరం, ఆక్షేపణీయమని బుధవారం ఓ బహిరంగ లేఖలో పేర్కొన్నారు. ఇంత దిగజారుడు భాషనా..? ఇది సభ్యత కాదంటూ ఫైర్ అయ్యారు. తన రాజకీయ జీవితం, వ్యక్తిత్వం గూర్చి బీజేపీ సీనియర్లను అడిగి తెలుసుకోవాల న్నారు. పరిపక్వత లేని మాటలు మాట్లాడకుండా కాస్త సహనంతో రాజకీయ పరిజ్ఞానంతో మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు.

**నా జీవితం తెరిచిన పుస్తకం: తుమ్మల**

'1983 నుంచి ఇప్పటివరకు నా రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం. పదవుల కోసం, పార్టీ టికెట్ల కోసం ఏనాడు కూడా ఏ నాయకుడి వద్దకెళ్లి నేను మోకరిల్లింది లేదు. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ప్రతిక్షణం ప్రజాహితం కోసమే పనిచేశాను. ఎన్టీఆర్ నుంచి రేవంత్‌రెడ్డి వరకు... ఏ సీఎం క్యాబినెట్‌లో పనిచేసినా.. రాష్ట్ర అభివృద్ధి, రైతుల సంక్షేమం, పేదల కోసం పనిచేయటమే తప్ప మరో ఎజెండాతో పనిచేయలేదు. నేను ఏ పార్టీ గుమ్మం ముందు, ఏ నాయకుడి వద్ద సాగిలపడలేదు. ఉమ్మడి రాష్ట్రంలో అయినా, తెలంగాణలో అయినా ఏ మూలకు వెళ్లినా అక్కడి అభివృద్ధి ఆనవాళ్లలో నా గుర్తులు కనిపిస్తాయి. మీరు (అర్వింద్) పుట్టి పెరిగిన నిజామాబాద్ జిల్లాలోని ప్రాజెక్టులు కౌలాసనాలా నుంచి గుత్ప లిఫ్ట్ ఎత్తిపోతల వరకు.. ఉమ్మడి రాష్ట్రంలో నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు జరిగినవే. ఆ సమయంలో మీ నాన్న డీఎస్ ఉన్నారు.. మీరు ఎక్కడ, ఏ పార్టీలో ఉన్నారో కూడా నాకు తెలియదు. ప్రస్తుతం రాష్ట్రంలో నిర్మాణమైన, నిర్మాణంలో ఉన్న ఏ జాతీయ రహదారిని తీసుకున్నా వాటి మంజూరులో, నిర్మాణంలో నా ప్రయత్నం, ప్రమేయముంది. బీజేపీ పార్టీ నుంచి కేంద్రమంత్రులుగా పనిచేస్తున్న నితిన్ గడ్కరీ, కిషన్‌రెడ్డిలను అడిగితే వారే చెబుతారు. నా రాజకీయ జీవితం, వ్యక్తిత్వం గూర్చి మీ పార్టీ సీనియర్లు సీహెచ్ విద్యాసాగర్‌రావు, బండారు దత్తాత్రేయ, కె.లక్ష్మణ్‌లను అడిగి తెలుసుకోండి. మీరు మొదటిసారి ఎన్నికల్లో పోటీ చేసినపుడు ప్రజలకు రాసిచ్చిన బాండ్ పేపరు గూర్చి నేనెక్కడా ప్రస్తావించలేదు. జాతీయ పసుపు బోర్డు సాధనకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రిగా నేను కేంద్రంపై ఒత్తిడి తెస్తూ వచ్చాను. పసుపు బోర్డు ప్రకటించిన తర్వాత ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపాను. దీంట్లో మీకున్న అభ్యంతరమేంటి? బోర్డు ప్రకటన, ఏర్పాటులో మీరు సమాఖ్య స్ఫూర్తిని ప్రదర్శించలేదు. అయినా రైతుల ప్రయోజనాల దృష్ట్యా సంయమనం పాటించాం. అర్వింద్ తన స్థాయిని దిగజార్చుకొని మాట్లాడుతున్నారు.. ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నా..' అని తుమ్మల పేర్కొన్నారు.

**తుమ్మల వయసుకు తగ్గట్లు ప్రవర్తించాలి: అర్వింద్**

తుమ్మలకు వయసు మీద పడిన చిలిపి చేష్టలు పోలేదని అంతకుముందు ఎంపీ అర్వింద్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం పసుపు బోర్డును కేంద్ర మంత్రి ప్రారంభించిన అనంతరం ఎంపీ మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రం ప్రభుత్వం లేఖలు రాయటం వల్లే పసుపు బోర్డు వచ్చిందని తుమ్మల ప్రకటన చేయటాన్ని విలేకరులు ఈ సందర్భంగా ప్రస్తావించారు. అర్వింద్ బదులిస్తూ.. ఎడ్లబండి వెళు న్నప్పుడు తుమ్మల అనే ఈగ వాలి తానే చక్రాలను తిప్పుతున్నట్లు భావిస్తుందని ఎద్దేవా చేశారు. వయసు మీదపడ్డ తుమ్మల పార్టీలు మారుతూనే ఉన్నారని.. ఆయన వయసుకు తగ్గట్లు ప్రవర్తించాలన్నారు. 'తుమ్మల కంటే ముందు మహబూబ్‌నగర్‌కు చెందిన నిరంజన్‌రెడ్డి వ్యవసాయ మంత్రిగా ఉండేటోడు. వీళ్లకు సొంత భూములున్నాయి. వీళ్లు మినీ కేసీఆర్‌లు.. సిల్లీ కామెంట్స్.. సిల్లీ ఫెలోస్..' అని మండిపడ్డారు.

# సౌదీలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ఘనస్వాగతం

ఖనిజ భవిష్యత్తుపై సౌదీ అరేబియాలో జరుగుతున్న అంతర్జాతీయ సదస్సులో పాల్గొనడానికి వచ్చిన కేంద్ర గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డికి తెలుగు ప్రవాసీలు ఘనంగా స్వాగతం పలికారు. బుధవారం రియాధ్‌లో ప్రవాసీలు ఏర్పా టు చేసిన స్వాగత కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. కీలక అరబ్బు దేశమైన సౌదీ అరేబియాలో ఉపాధి కోసం వచ్చిన భారతీయులు ప్రత్యేకంగా తెలుగు ప్రవాసీలు వాణిజ్య, పరిశ్రమ రంగాల్లోనూ ఎదుగుతుండటం సంతోషకరమని అన్నారు. కుటుంబ సమేతంగా ఢిల్లీలోని తన ఇంట్లో జరిగిన సంక్రాంతి సంబురాలకు భారత ప్రధాని మోదీ, కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయెల్ వచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా వారు తనతో మాట్లా డుతూ.. భారత్-సౌదీ సంబంధాల పటిష్ఠతలో తన సౌదీ పర్యటన ఎంతో కీలకమని చెప్పారని కిషన్ రెడ్డి తెలిపారు. దీంతో తాను పండుగ మధ్యలోనే సౌదీకి వచ్చినట్లు చెప్పారు. సౌదీ లోని ప్రముఖ తెలుగు ప్రవాసీ సంఘం సాటా సెంట్రల్‌తో పాటు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బనకచర్ల ప్రాజెక్టు అభ్యంతరకరమే!

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ ఐఐటీతో అధ్యయనం చేయించే అంశాన్ని నిర్దేశిత సమయంలో పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. సమ్మక్క సారక్క బ్యారేజీ, పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతలకు అనుమతులు సాధించే ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం సూచించారు.

**కృష్ణా జలాల్లో అన్యాయం జరగొద్దు : ఉత్తమ్ కుమార్ రెడ్డి**

కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగొద్దని అందుకు తగ్గట్లుగా ట్రిబ్యునల్ ముందు రాష్ట్రం తరఫున బలమైన వాదనలు వినిపిస్తామని సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. కృష్ణా జలాల వివాదంపై గురువారం నుంచి బ్రజేష్ కుమార్ ట్రిబ్యునల్ విచారణ చేపట్టనున్న నేపథ్యంలో బుధవారం ఢిల్లీలో ఉన్న అధికారులతో సమీక్ష నిర్వహించారు. తెలంగాణలో సాగు విస్తీర్ణం ఎక్కువని, మెజారిటీ వాటా రాష్ట్రానికి దక్కాలని అభిప్రాయపడ్డారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణకు 299 టీఎంసీలు, ఏపీకి 512 టీఎంసీల ప్రతిపాదనకు సూచనప్రాయంగా ఒప్పుకున్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 811 టీఎంసీల నీటి కేటాయింపులు జరిగాయని, ఆ వాదనను తాము ఇప్పుడు ఏకీభవించడం లేదన్నారు.

# ఖమ్మం పత్తి మార్కెట్‌లో అగ్నిప్రమాదం..



**ఖమ్మం:** ఖమ్మం జిల్లాలోని పత్తి మార్కెట్‌లో బుధవారం రాత్రి ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో వందల పత్తి బస్తాలు మంటల్లో కాలి బూడిదయింది. మార్కెట్ సిబ్బంది సమాచారంతో ఘటనస్థలికి చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసే ప్రయత్నం చేస్తున్నారు. మంటలు భారీగా ఎగిసిపడడంతో మంటలను ఆర్పేందుకు సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. దట్టమైన పొగలు కమ్ముకోవడంతో మార్కెట్ చుట్టుపక్కల గల స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అగ్నిప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# నగరంలో జీవిస్తున్నామా..
# ఎడారిలో జీవిస్తున్నామా..!



**పది రోజులుగా నీటి కొరత, బస్తీ వాసుల అవస్థలు**

**జలమండలి అధికారుల తీరుతో, ప్రజలకు తప్పని తిప్పలు.**

సికింద్రాబాద్ జనవరి 15 (వాయిస్ టుడే ప్రతినిధి): నానాటికి మన గ్రేటర్ హైదరాబాద్ మహానగర జలమండలి అధికారుల తీరుతో ప్రజలు విసుగెత్తి పోతున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల పనులను సకాలంలో పూర్తవ్వక, ప్రజలు దాహార్తికి చచ్చిపోతున్నా మాకేం సంబంధం లేదు అన్నట్టుగా వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై ప్రజలు మండిపడుతున్నారు. ముఖ్యంగా మహానగరం లోనే ఇలాంటి పరిస్థితి నెలకొంటే గ్రామాల పరిస్థితి ఏమవుతుందని ప్రజలు ప్రభుత్వాన్ని, అధికారుల్ని ప్రశ్నిస్తున్నారు. అసలు మనం జీవిస్తుంది నగరాల్లోనేనా లేక ఏడారిలోనా అనే సందేహంమూ కలగకమానదు. వివరాల్లోకి వెళితే..

సికింద్రాబాద్ సర్కిల్ తార్నాక డివిజన్ జలమండలి అధికారుల తీరుతో ప్రజలు విసుగెత్తిపోతున్నారు. గత రెండున్నర సంవత్సరాల క్రితం తార్నాక డివిజన్ మానికేశ్వరీ నగర్ లో మంచినీటిలో మురుగునీరు కలుషితమై ప్రవహిస్తుందని బస్తీ వాసులు అధికారులు దృష్టికి తీసుకెళ్తే, అధికారులు పరిశీలించి పైప్ లైన్ మార్చాలని నిర్ణయించి ఉన్నతాధికారుల అజ్ఞతో, ఉత్తర్వుల ద్వారా పైప్ లైన్ మార్చడానికి సరఫరా పైపులు తీసుకొచ్చి పలు వీధుల్లో సంవత్సరంన్నర కాలంగా నీటి సరఫరా పైపుల్ని గాలికే వదిలేశారు. అధికారుల నిర్లక్ష్యంతోనో కాంట్రాక్టర్లు దొరకలేదు అనే సాకు తో నో పనులు ప్రారంభం అవ్వడానికి మరో సంవత్సర కాలం (మొత్తం రెండున్నర సంవత్సరాల కాలం) పట్టింది.

ప్రస్తుతం పనులు ప్రారంభించి పది రోజులు గడుస్తున్నా, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో జలమండలి సిబ్బంది, కాంట్రాక్టర్లు వీధుల్లో ఆడుతూ పాడుతూన్నట్టుగా ఇంటింటికి నల్లా కనెక్షన్ లు ఇస్తూనే ఉన్నారు. వీధుల్లోకి నీటి సరఫరా లేని సంగతి సిబ్బందికి, అధికారులకి తెలిసినా ప్రజల కనీస అవసరాలు తీర్చుకోవడానికి, తాగునీటి అవసరాలకి ఒక్క మంచినీటి ట్యాంకర్ ను పంపాలన్న ధ్యాసే లేదు, పంపిన జాడా లేదు. ఇంటింటికి ఇవ్వవలసిన వాటర్ లైన్ సప్లై కలెక్షన్లను జలమండలి ఉచితంగా ఇవ్వవలసింది పోయి సిబ్బంది, కాంట్రాక్టర్లు వారి చేతివాటం కానిస్తున్నారు. డబ్బులు ఇచ్చిన వారికే ముందుగా కనెక్షన్ ఇస్తూ మిగతా వారికి చివర్లో ఇచ్చే విధంగా వ్యవహరిస్తున్నారు. కనెక్షన్లు ఇవ్వాలంటే రోడ్డున తవ్వితేనే కనెక్షన్ కలపవచ్చు అన్న సంగతి అధికారులకి, ప్రజలకి తెలిసిన సంగతే, పాత కనెక్షన్ లోనే కొత్త కనెక్షన్ ఇవ్వాలన్నా లేదా కొత్త పైపులు తో కనెక్షన్ ఇవ్వాలన్న రోడ్డు మాత్రం తొవి అనుసంధానించవలసిందే. దీన్ని ఆసరాగా చేసుకొని రోడ్డుని తోవ్వడానికి అధికారులు పర్మిషన్ ఇవ్వడం లేదంటూ జనాల్ని ఇబ్బంది పెడుతూ వారి నుండి కొంత వసూలు కు ఎగబడుతున్నట్లు ప్రజలు తెలుపుతున్నారు. అధికారులు తీరుతో సిబ్బంది, కాంట్రాక్టర్ల జేబులు మాత్రం బాగానే నిండుతున్నా ప్రజలకు మాత్రం అవస్థలు తీరడం లేదు.

### తార్నాకలో డిప్యూటీ మేయర్ ఇంటికి వెళ్లేదారిలో

నగర డిప్యూటీ మేయర్ ను కలవడానికి ప్రతిరోజు కాకపోయినా రెండు, మూడు రోజులకు ఒకసారి అయినా జిహెచ్ఎంసి అధికారులు, సిబ్బంది వెళ్లే మార్గంలో విజయ డైరీకి ఎదురుగా గత నెల రోజుల నుండి మంచినీరు రోడ్డుపై వృధాగా ప్రవహిస్తుంది. డిప్యూటీ మేయర్ ఇంటికి వెళ్లి వచ్చే అధికారులు, సిబ్బంది కి ఒక్కరోజైనా దృష్టికి రానట్టు గా వ్యవహరిస్తున్న తీరు అధికారులు వారి విధులు, బాధ్యతలు పట్ల వ్యవహరిస్తున్న నిర్లక్ష్యానికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు. అధికారులు వారి యొక్క విధులను సక్రమంగా నిర్వర్తించి బాధ్యతగా పారదర్శకతతో ఉండాలని, ప్రభుత్వం నుండి టన్షన్ గా నెలకి తక్కువలో తక్కువగా 40 వేల నుండి మొదలుకొని జీతం తీసుకునే సిబ్బంది, మామూలు మధ్యతరగతి కుటుంబం 15, 20 వేలకు నెలంతా కష్టపడే కుటుంబాల నుండి డబ్బులు వసూలు చేయడానికి మనసు ఎలా ఒప్పుతుందో, డబ్బులు వసూలు చేసే ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి ఆలోచించుకోవాలని, వసూళ్లకు పాల్పడే ప్రభుత్వ ఉద్యోగులు సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి తెచ్చుకోకూడదని ప్రజలు కోరుకుంటున్నారు.





## MDR ఫౌండర్ పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా 5వ కైట్ ఫెస్టివల్

**జానపద గేయాలు, రాప్ సాంగులు, అరుపులు, యువత కేరింతలు, మహిళల నవ్వులు, చిన్నారుల డాన్సులు, గాలిపటాలు, ఉత్సాహభరితంగా సాగిన కైట్ ఫెస్టివల్**



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్ చెరు పట్టణ ప్రజలకు ఈ సంక్రాంతి పండుగ మరింత ప్రత్యేకంగా నిలిచింది. MDR ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కైట్ ఫెస్టివల్ వివిధ వయస్సుల వారిని ఒక్క తాటిపై నిలిపింది. పిల్లలు, యువత, మహిళలు సకల వర్గాల ప్రజలు ఆనందంతో ఈ పండుగను జరుపుకున్నారు. రంగురంగుల పతంగులు ఆకాశాన్ని అలంకరించి అందరినీ ఆనందంలో ముంచెత్తాయి. ఈ వేడుక విజయవంతనకి సహకరించిన ప్రతి ఒక్క సభ్యుడు, పాల్గొన్న అతిథులకు, మరియు ఈ కార్యక్రమాన్ని సహకరించిన స్థానిక ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు. పతంగుల పోటీలు వివిధ విభాగాల్లో నిర్వహించిన ఈ పోటీలు యువతలో ఉత్సాహాన్ని పెంచాయి. గెలుపొందిన వారికి MDR ఫౌండేషన్ తరపున బహుమతులు అందజేయడం జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నృత్యాలు, మరియు వినోద కార్యక్రమాలు ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మాకు మద్దతుగా నిలిచే ప్రజలందరికీ ఎల్లప్పుడూ మాకు చైతన్యం. పాల్గొన్నారు ప్రతి ఒక్కరికి పేరుపేరునా MDR ఫౌండేషన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, అనంతరం పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలకు మరియు పట్టణ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



## సంక్రాంతి అంటే తెలంగాణ, తెలుగు సంప్రదాయాలకు మూలం: నీలం మధు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : మంగళవారం సంక్రాంతి పండుగ పురస్కరించుకుని చిట్కుల్ ఎన్ఎంఆర్ కార్యాలయంలో తన కుమారిడితో కలిసి పతంగులను ఎగురవేసిన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సరదా వాతావరణంలో అహ్లాదకరంగా పిల్లలతో కలిసి పెద్దలు జరుపుకునే పండుగల్లో వివిధ రకాల సంప్రదాయకంగా ప్రతి ఇంటి ముందు అమ్మలు అక్క చెల్లెలు రంగుల ముగ్గులు వేయడం మరియు ఇంటిముందు పాలు అందించుట సాంప్రదాయ పద్ధతిగా సంక్రాంతి ఒకటని ఆయన తెలిపారు. అల్లంత దూరాన ఎగిరే పతంగుల వలె రాష్ట్రం కూడా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



## కురుమ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం చల్లూరు గ్రామంలో నూతన సంవత్సరం 2025 కురుమ సంఘం క్యాలెండర్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని క్యాలెండర్ ని ఆవిష్కరించారు.

## దీర్ఘకాలపొదుపుకోసం బ్యాంక్ ఆఫ్ బరోడా బాబ్ లిక్విడ్ ఫిక్సడ్ డిపాజిట్లు

హిమాయత్ నగర్ : జనవరి15 (వాయిస్ టుడే): పొదుపుదారుల అవసరాలనుతీర్చడానికిబ్యాంక్ ఆఫ్ బరోడా దీర్ఘకాలపొదుపుకోసం ప్రత్యేకమైన బాబ్ లిక్విడ్ ఫిక్సడ్ డిపాజిట్లనుప్రవేశపెట్టింది. ఈ పథకంలో పూర్తిగా ఫిక్స్ డిపాజిట్ ను క్లోజ్ చేయకుండాపాక్షికంగా డబ్బులు విత్ డ్రా చేసుకొనెసదుపాయం ఉందని బ్యాంక్ ఆఫ్ బరోడాచీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ మనోజ్ ఛాయాని హిమాయత్ నగర్ బ్రాంచ్ లో తెలిపారు. అత్యవసరమైనప్పుడు ఎఫ్‌డిని బ్రేక్ చేయకుండానే డబ్బులు వెనక్కి తీసుకోవచ్చన్నారు. మిగిలిన డబ్బులకు ముందుగా నిర్దేశించిన వడ్డీ రేటు లభిస్తుందన్నారు. హై రిటర్న్స్ తో పాటు తక్కువ ప్రీ పేమెంట్ పెనాల్టీలు ఉంటాయన్నారు. అలాగే డబ్బులను వేగంగా వెనక్కితీసుకోవచ్చన్నారు. ఈ వినూత్న బాబ్ లిక్విడ్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు,రాబడి, ద్రవ్యత రెండింటికీ ప్రాధాన్యతనిచ్చే సరళమైన డిపాజిట్ లనితెలిపారు. ఉదాహరణకు రూ.5 లక్షల బాబ్ లిక్విడ్ ఎఫ్ డి లోఒక కస్టమర్ ముందస్తుగా రూ.1 లక్షలనుఉపసంహరించుకోవచ్చు. మిగిలిన రూ. 4 లక్షలడిపాజిట్ అసలు రేటు వద్ద వడ్డీని సంపాదిస్తూనే ఉంటుందన్నారు. వీటిలో రూ.5 వేల నుండి ప్రారంభమయ్యేసౌకర్యవంతమైనడిపాజిట్ మొత్తాలు 12 నుండి 60 నెలల వరకు కాలపరిమితి ఎంపికలు రూ. 1,000 గుణిజాలలో ఆమోదించబడిన పాక్షికఉపసంహరణలు ఉన్నాయి. ఇంకా, కనీసం 12 నెలల కాలపరిమితిని పూర్తి చేసిన రూ. 5 లక్షల వరకు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ముందస్తు ఉపసంహరణలకు ఎటువంటి ముందస్తు చెల్లింపు జరిమానా విధించబడదని వివరించారు.

## దేవాలయ షెడ్ శంకుస్థాపనలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- శ్రీ మహంకాళి రామ మందిర్ హబ్సిగూడ కాకతీయ నగర్ స్ట్రీట్ నెంబర్ 1 లో ని దేవాలయం లో నూతనంగా ఎన్నికయిన దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న షెడ్ శంకుస్థాపనకు ముఖ్యఅతిథి గా ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో శ్రీ మహంకాళి శ్రీ రామ మందిర్ ఛైర్మెన్ బాబు రావు,దేవాలయ ధర్మకర్తలు విపిన్ అగర్వాల్,రమాకాంత్ రెడ్డి,రఘు,అమరవాణి,ధర్మ రాజు,రాఘవేంద్ర ప్రసాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది ఆగి రెడ్డి,బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి ,పేట మురళి ముదిరాజ్,కంది శ్రవణ్ రెడ్డి,ధర్మ నాయక్ ,శ్రీధర్ రెడ్డి,కృష్ణ రెడ్డి,జావేద్,నర్సింగ్ రావు,శంకర్,సాయి,శ్రవణ్ వెంకటేష్ ,రాఘవేందర్ ,కుమార్,రామకృష్ణ,విజయ్ భాస్కర్ పాల్గొన్నారు.



## నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి, జనవరి 15(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో సత్యం శ్రీరంగంను శాలువాతో సత్కరించి వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం చేతుల మీదుగా ఆవిష్కరించారు. నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ, బి బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, తూము వేణు, ఏ, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాళ్లు రమాదేవి, సంధ్య, రాష్ట్ర మహిళా నాయకురాలు జ్యోతి, డివిజన్ ల అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, తమ్మినేని ప్రవీణ్, మల్లికార్జున్ యాదవ్, డివిజన్ ల మహిళా అధ్యక్షురాళ్లు జోజమ్మ, మారుతీ, కృష్ణవేణి, భారతమ్మ, జ్యోతి, బండి సుధ, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, ఫణి కుమార్, అరుణ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్, బాలకిషన్, కుమార్ యాదవ్, షేన్ షా, శంకర్ నాయక్, నరేష్ ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు కలికోట బాలరాజ్, జిబిన్, పవన్, రంగ స్వామి, సాయి గౌడ్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## జాతీయ నేత రాంబాగ్ ప్రకాష్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లేబర్ సెల్ నాయకులు సప్పిడి భాస్కర్

కూకట్‌పల్లి, జనవరి 15(వాయిస్ టుడే): ఆల్ ఇండియా ఎన్టీయుస్ సీనియర్ కార్యదర్శి మరియు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ లేబర్ సెల్ చైర్మన్ రాంబాగ్ ప్రకాష్ గౌడ్ 75 వ జన్మదిన సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లేబర్ సెల్ నాయకులు సప్పిడి భాస్కర్, కె. చంద్రయ్య గౌడ్, గోకర్ల లక్ష్మి నారాయణ, ఆయిల శ్రీధర్ గౌడ్, బాషా తదితరులు పాల్గొన్నారు.



## పతంగులు ఎగరవేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు : సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని పటాన్చెరు పట్టణంలోని తన నివాసంలో కుటుంబ సభ్యులు, మనుమలు, మనుమరాళ్లతో కలిసి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పతంగులు ఎగరవేశారు. అనంతరం పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం, 16 జనవరి 2025

# ఘనంగా గోమాల ధారణ కార్యక్రమం






రామకృష్ణాపూర్ జనవరి 15 (వాయిస్ టుడే): రామకృష్ణాపూర్ పట్టణంలోని విజయ గణపతి ఆలయంలో గోమాల ధారణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండే కాకుండా హైదరాబాద్, అయోధ్య నుండి సిద్ధులు సుమారుగా 33 మంది గోమాల దారణ చేశారు.మకర సంక్రాంతి ఉత్తరాయణ గోధూళిక పుణ్యమూర్తంలో చిలుకూరు బాలాజీ దేవాలయ అర్చకులు సురేష్ ఆత్మారాం గురూజీ ఆధ్వర్యంలో మాల ధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా విజయ గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహాలధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు సురేష్ ఆత్మరామ్ గురూజీ మాట్లాడుతూ సనాతన హైందవ సంస్కృతి సాంప్రదాయాలలో దేవతలు కొలువై ఉన్న గోమాతను దేవతలందరూ పూజించేవారని అన్నారు. అందుకే భారతదేశంలో ఉన్న హిందువులు అందరూ గోమాత పూజను ఆచరిస్తూ,తరిస్తూ ఉంటారని అన్నారు. గోవు లేనిదే మానవ మనుగడ లేదని భూసారాంశం తగ్గి భూమిలోని ఖనిజ వనరులు నశించిపోతున్నాయని అన్నారు. గోవును రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరు చేపట్టాలనే మంచి సంకల్పంతో గోమాత మాల ధారణ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ యొక్క మాలధారణ కార్యక్రమానికి సిద్ధులను ఆహ్వానించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు. సంక్రాంతి మొదలుకొని ఉగాది,పొలాల అమావాస్య ,గోపాష్టమి, గీత జయంతి రోజులలో మాలలు వేయబడనని గోమాల (గోమాత) ట్రస్ట్ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ అర్చక పురోహితుల సంఘం అధ్యక్షులు బూరుగుపల్లి రామకృష్ణ, చిలుకూరి బాలాజీ దేవాలయం అర్చకులు కమలేష్ గురూజీ,యోగేష్ ప్రభు గురూజీ శ్రీహరి సర్వేశ్వర అంబికా గురూజీ, రాజశేఖర్ గురూజీ, గురు స్వామి కృష్ణమూర్తి, గోమాల (గోమాత)సేవా ట్రస్ట్ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



## రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్ల రికార్డులను తప్పులు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించాలి

**- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్ల రికార్డులను తప్పులు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. బుధవారం జిల్లా లోని యాదగిరిగుట్ట ,రాజాపేట ,ఆలేరు మండలాల్లోగల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, ఇందిరమ్మ ఇండ్ల రికార్డ్ లను మరియు రైతు భరోసా రికార్డ్ లను పరిశీలించారు. అధికారులందరూ నిబద్ధతతో పని చేయాలన్నారు. పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని, డేటా ఎంట్రీ లో ఎలాంటి తప్పుడు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారంరోజు సాయంత్రం వరకు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



మోటకొండూర్ లోని మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి అక్కడ రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్ల రికార్డులను పరిశీలించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు తదితరుల దృశ్యం.

- భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి)



ఆలేరులోని మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి అక్కడ రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్ల రికార్డులను పరిశీలించి న యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు తదితరుల దృశ్యం.

- భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి)

## మహిళను కాపాడిన ట్రాఫిక్ కానిస్టేబుల్ రాంబాబు

**- కానిస్టేబుల్ సమయస్ఫూర్తిని అభినందించిన పలువురు స్థానికులు**



భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : సంక్రాంతి పండుగలో పిల్లలు, పెద్దలకు ఆహ్లాదాన్ని అందించేది పతంగుల సంబరం. సంక్రాంతి అంటే గుర్తుకొచ్చేది పతంగులే. అలా సంబరంగా జరుపుకునే పతంగుల పండగ కొన్ని చోట్ల ప్రమాదాలకు కారణమవుతున్నాయి. జిల్లా కేంద్రంలో బుధవారం చైనా మాంజా మహిళ మెడకు చుట్టుకోగా రాంబాబు సమయస్ఫూర్తి కారణంగా పెను ప్రమాదం తప్పినట్లు అయింది. వివరాల్లోకెళ్తే జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ నుండి ఒక మహిళ నడుచుకుంటూ రోడ్డు దాటుతున్న క్రమంలో అకస్మాత్తుగా చైనా మాంజాతో కూడిన పతంగి ఎగిరి కింద పడుతూ బస్సు కి తాకింది, దాంతో పతంగి ఉన్న దారం గాల్లో తేలుతూ ఆ మహిళ మెడకు చుట్టుకునే క్రమంలో అక్కడ ట్రాఫిక్ విధులు నిర్వర్తిస్తున్నటువంటి రాంబాబు పరిగెత్తుకు వెళ్లి మహిళ మెడకు దగ్గరగా వచ్చినటువంటి దారం లాగి ఆ మహిళను కాపాడారు. దీంతో ఆ మహిళకి పెను ప్రమాదం తప్పినట్లు అయింది. కాగా కానిస్టేబుల్ చేతికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ సందర్భంగా అక్కడ ఉన్న స్థానికులు విధులు నిర్వహిస్తున్న రాంబాబు సమయస్ఫూర్తిని అభినందించారు.

## ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సన్మానించిన ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 15: సంక్రాంతి పండగను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్ ఆధ్వర్యంలో బంజారా ముద్దు బిడ్డ వైరా నియోజకవర్గం శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ని సత్కారించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గణేష్ నాయక్, కోటి నాయక్, బలరాం నాయక్. ఈసందర్బంగా వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ వారిని ఆశీర్వదించి తెలంగాణ ప్రజలు సుఖశాంతులతో మెలగాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రతన్ నాయక్, అభి నాయక్, అరుణ్ నాయక్, రవి తదితరులు పాల్గొన్నారు.

## తుది శ్వాస వరకు ప్రజల పక్షాన నిలబడి పోరాడిన కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ కొండన్న

**అయన మరణం వామపక్ష ఉద్యమాలకు తీవ్రని లోటు**

**సిపిఎం జిల్లా కార్యదర్శి జి వెంకట్రామిరెడ్డి**



మక్తల్ జనవరి 15 వాయిస్ టుడే ప్రతినిధి: తన తుది శ్వాస వరకు కార్మిక, కర్షక, ప్రజల పక్షాల నిలబడి పోరాడిన కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ కొండన్న అని సిపిఎం జిల్లా కార్యదర్శి జి వెంకట్రామిరెడ్డి అన్నారు. బుధవారం రోజు మక్తల్ మండల పరిధిలోని దాసర్ దొడ్డి గ్రామంలో అనారోగ్యంతో సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కొండన్న మంగళ వారం రోజు చనిపోయారు. కామ్రేడ్ కొండన్న భౌతిక కాయం సందర్శించి నివాళులర్పించారు. కొండన్న తన జీవిత సర్వస్వం ప్రజల కోసం దార పోసి పనిచేసిన త్యాగశీలి అని అన్నారు తాడిత పీడిత ప్రజల పక్షాన పోరాడారు. దోపిడి రాజ్యం నశించాలని కార్మిక ,కర్షక రాజ్యం సోషలిజం వర్ధిల్లాలని కలలుగన్న కమ్యూనిస్టు కామ్రేడ్ కొండన్న అనీ కొనియాడారు. మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు విద్యార్థి ఉద్యమాల నుంచే కమ్యూనిస్టు విద్యార్థి సంఘాలకు ఆకర్షితులై విద్యార్తి,యువకులను చైతన్య పరచారని గుర్తు చేశారు. నేడు జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి గారు పనిచేస్తూ కార్మిక ప్రజాక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తూ ఉన్న సమయంలోనే అనారోగ్యానికి గురై మరణించడం చాలా బాధాకరమని అన్నారు. కామ్రేడ్ కొండన్న భౌతికకాయానికి నివాళులు అర్పించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ గోపాల్ బలరాం పుంజానూర్ ఆంజనేయులు మంజులయ్య గౌడ్ సిపిఎం జిల్లా నాయకులు భరత్ కుమార్ మహేష్ కుమార్ గౌడ్ బాలప్ప గోవిందరాజ్ జిల్లా నాయకులు మహేందర్ తదితరులు ఉన్నారు.

## డయాలసిస్ యూనిట్లను ప్రజలకు అందుబాటులోకి తేవాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 15: కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి అదనంగా కేటాయించబడిన డయాలసిస్ యూనిట్లను త్వరితగతిన అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ జితేశ్విని పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు. ఆసుపత్రిలో ప్రతి వార్డును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఔట్ పేషెంట్ వార్డులో ఎక్స్రే యంత్రం పనిచేయకపోవటానికి గమనించి దీనిని ఎందుకు వాడటం లేదు అని సిబ్బందిని ప్రశ్నించారు, అది పాడైందని సిబ్బంది చెప్పగా కొత్త ఎక్స్రే యంత్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలో ఎంతమంది డ్యూటీ డాక్టర్లు మరియు సిబ్బంది అందుబాటులో ఉన్నారు అని తనిఖీ చేశారు. ఆస్పత్రి ఆవరణలో చేపడుతున్న డ్రైనేజీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ పనులు వారం రోజులలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ పనులను త్వరితగతిని పూర్తి చేసి డయాలసిస్ యూనిట్లు ప్రజల అవసరానికి ఉపయోగపడేలా త్వరితగతిన ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా క్యాజువాలిటీ వార్డును మరొక చోటికి షిఫ్ట్ చేయాలని అధికారులు ఆదేశించారు. సివేస్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ పరిశీలనలో ఆసుపత్రి సిబ్బంది ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట: తెలంగాణ రాష్ట్ర,ఆలేరు నియోజకవర్గ ప్రజలందరికీ లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ భోగి పండుగ ప్రజలందరికీ సకల భోగ భాగ్యాలను సుఖ సంతోషాలను అందించాలని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఎమ్మెల్యే కోరుకున్నారు.



## గ్యాస్ పేలి ఇల్లు కాలిపోయిన బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం కాల్వపల్లి గ్రామంలో ఇంజ నవీన్ యొక్క ఇల్లు ప్రమాదవశాత్తు గ్యాస్ పేలి బుధవారం ఉదయం 9:00 గంటలలు కాలిపోవడం జరిగింది దీంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.



## బిఎస్పి జాతీయ అధ్యక్షురాలు మాయావతి 69 జన్మదిన వేడుకలు

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 15: జగిత్యాల్ జిల్లా మెటుపల్లి పట్టణంలోని బిఎస్పి జాతీయ అధ్యక్షురాలు మాయావతి గారి 69 జన్మదిన సందర్భంగా మెట్పల్లి పట్టణంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బీఎస్పీ నాయకులు బత్తుల లక్ష్మణ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోరుమంతుల సురేందర్,తారి స్వామీ,సాంబయ్య, జాను, గౌతం, రాజు, కనకయ్య, మాధవ్, రాజు, సలీం,ఈ కార్యక్రమంలో బి ఎస్పీ నాయకులుపాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు పంపిణీ చేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి15: కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ పురస్కరించుకొని నిర్వహించిన ఐలపూర్ గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్లో విజేతలకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ............ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందని నిర్వాహకులను అభినందిస్తున్నానని యువకులు క్రీడల్లో రాణించాలని కోరారు. ఈ పోటీల్లో 11 జట్లు పాల్గొన్నాయి. విన్నర్ గా ఆర్ఆర్ వై జట్టు నిలవగా రన్నర్ గా జె బి వై జట్టు నిలిచాయి. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణా రావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం,మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాళ్ళ సత్యనారాయణ,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలేటి మహిపాల్ రెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కరిపిల్లి అజయ్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు నాగునురి గంగాధర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నక్క సుధీర్,తదితరులు పాల్గొనగా స్పాన్సర్ గా కరిపెల్లి అజయ్ రెడ్డి వ్యవహరించారు..



# సత్యనారాయణ రావు సేవలను నేటి యువత స్మరించుకోవాలి

**వారి దగ్గర శిష్యరికం పొందడం గొప్ప అవకాశం**

**రాష్ట్ర రవాణా & బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**




కరీంనగర్, జనవరి 14 (వాయిస్ టుడే): మాజీ మంత్రి, మాజీ పిసిసి అధ్యక్షులు స్వర్గీయ యం.సత్యనారాయణ రావు (ఎమ్ఎస్ఆర్) జయంతి వేడుకలు కరీంనగర్ డిసిసి కార్యాలయంతో పాటు జిల్లావ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ వెన్నె రాజ మల్లయ్య ఆధ్వర్యంలో వెదిరె గ్రామంలో ఎమ్మెస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కొత్తపల్లి నగర అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొత్తపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమానికి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా ఆర్టిఏ మెంబర్ పడల రాహుల్ హాజరై ఎమ్మెస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ హాజరై మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, సిద్ధిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి, జిల్లా ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, పిసిసి అధికార ప్రతినిధి ఎమ్మెస్సార్ మనవడు మేనేని రోహిత్ రావు, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పురుమళ్ళ శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డితో ఎమ్మెస్సార్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. నగరంలోని ఇందిరాచౌక్ వద్ద నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై నాయకులు కార్యకర్తల సమక్షంలో ఘనంగా జయంతి ఉత్సవాలు జరిపారు. నగరంలోని కారా?నా గడ్డ వృద్ధుల ఆశ్రమంలో బొబ్బిలి విక్టర్ ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు.మాతా శిశు ఆసుపత్రిలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు సాదిక్, వాజిద్, సమీర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ రెహమాన్ మరియు ఆమేర్ ఆధ్వర్యంలో నగరంలోని హౌసింగ్ బోర్డ్ వీరబ్రహ్మేంద్ర అనాధాశ్రమంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సిరిపురం లావణ్య హాజరై ఆశ్రమానికి ఉచితంగా కూలర్లు అందజేశారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సీతన్నగా ముద్దుగా పిలుచుకునే ఎమ్ఎస్ఆర్ (ఎం.సత్యనారాయణ రావు)తెలంగాణ ఉద్యమకారుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా, మంత్రిగా,పిసిసి అధ్యక్షుడిగా , ఏఐసీసీ జనరల్ సెక్రెటరీగా కాంగ్రెస్ పార్టీ లో కిందిస్థాయి నుండి పై స్థాయి వరకు ఎదిగి ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి ఎంతో ఖ్యాతి సంపాదించారు అన్నారు. ఒక చిన్న గ్రామంలో నుండి వచ్చి ఇందిరాగాంధీ లాంటి మహా నాయకురాలితో కూడా సత్సంబంధాలు కలిగి ఉన్న వ్యక్తి ఎమ్మెస్సార్, వారి దగ్గర శిష్యరికం పొంది పనిచేసే అవకాశం దక్కింది వారికి ఘనమైన నివాళులర్పిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని, సత్యనారాయణ రావు సేవలు నేటి యువత జ్ఞాపకం ఉంచుకొని ముందుకు పోవాలి అన్నారు. వారు తెలంగాణ ఉద్యమం కోసం పోరాడారు. ఈ జిల్లా అభివృద్ధి కోసం పాటు పడ్డారు. ముక్కుసూటి మనస్తత్వం కలిగిన సత్యనారాయణ రావు జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. ఆరు రాష్ట్రాలకు ఇన్చార్జిగా మంత్రిగా ఎంపీగా పిసిసి అధ్యక్షులుగా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా వారు ఏ పదవి చేపట్టిన ఆ పదవి సంపూర్ణ న్యాయం చేసి కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి తన విశ్వసనీయతను చాటుకున్న గొప్ప నాయకులు ఎమ్మెస్సార్ అన్నారు. మంచి కార్యకర్తగా, సుశిక్షులైన నాయకులుగా తనను నమ్ముకున్న కార్యకర్తలకు వెన్నుదన్నుగా నిలిచి కాంగ్రెస్ పార్టీ అంటే ఎమ్మెస్సార్ ఎమ్మెస్సార్ అంటే కాంగ్రెస్ పార్టీ అని అనిపించుకున్నారు. ఎమ్మెస్సార్ కృషి పట్టుదల వల్ల కరీంనగర్ జిల్లాలో శాతవాహన యూనివర్సిటీ ఆర్టీసీ బస్టాండు, ఆర్టీసీ వర్క్ షాపు ఇలాంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి కరీంనగర్ జిల్లాలో చెరగని ముద్ర వేసుకున్నారు అన్నారు. ఎంతోమంది కార్యకర్తలను నాయకులుగా తీర్చి దిద్దిన ఎమ్మెస్సార్ ను వారందరూ నేడు కొనియాడుతున్నారు అన్నారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రోహిత్ రావు, ఎండి తాజ్, పులి ఆంజనేయులు గౌడ్, శ్రావణ్ నాయక్, రహమత్ హుస్సేన్, గడ్డం విలాస్ రెడ్డి, పురం రాజేశం ,సమాద్ నవాబ్, అబ్దుల్ రెహమాన్, సిరాజ్ హుస్సేన్, ఆకుల ప్రకాష్, చర్ల పద్మ ,గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఎల్ గౌడ్, మల్యాల సుజిత్ కుమార్, మాచర్ల ప్రసాద్, అజీమ్ మహమ్మద్, ఆకారపు భాస్కర్ రెడ్డి, యం.రాజేందర్, కామ్రెడ్డి రాంరెడ్డి, పంజాల స్వామి గౌడ్, నిహాల్, కల్వల రామచందర్, పాడిశెట్టి భూమయ్య, వెన్న రాజమల్లయ్య, రాచకొండ ప్రభాకర్, ముస్తాక్ , సిరిపురం లావణ్య నాగప్రసాద్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, వంగల విద్యాసాగర్, అమీర్, చింతల కిషన్, ఆకుల ఉదయ్, నడిపెల్లి అశోక్ రావు, గోపు మల్లారెడ్డి, సిరికొండ శివప్రసాద్, మాదాసు శ్రీనివాస్, పర్వత మల్లేశం, రామిరెడ్డి తిరుపతి, కుంభాల రాజకుమార్, గంగుల దిలీప్, రూపు రెడ్డి శ్రీనివాసరెడ్డి, వెన్నం రజిత రెడ్డి, అక్బర్, నూనె గోపాల్ రెడ్డి, పెద్దిగారి తిరుపతి, కామ్ పెల్లి కీర్తి కుమార్, వీర దేవేందర్ ,విశాల్, సింగరాల వెంకటస్వామి, మాలోతు మహాలక్ష్మి ,వాసాల రవి, శిల్ప ,హస్త పురం తిరుమల, పరదాల లింగమూర్తి , గంగుల దిలీప్, యనమల మంజుల, ముల్కల కవిత, జ్యోతి రెడ్డి, ఊరడి లత, రాచర్ల పద్మ, కరీం, హస్త పురం రమేష్, బుర్ర హరీష్ గౌడ్, బత్తిని చంద్రయ్య గౌడ్, శ్రీరాముల రమేష్, ఎండి అజ్మత్, మిట్ట శ్రీనివాస్,గోపాల్, బత్తుల రాజకుమార్, పాల్తపు కిషన్ ,తోట ఆంజనేయులు, పాల్గొన్నారు.



## సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

కరీంనగర్ జనవరి 15(వాయిస్ టుడే)కొత్తపల్లి మండలం కమాన్ పూర్ గ్రామంలోని కట్ల రవికి సీఎం సహాయ నిధి (సీఎంఆర్ ఎఫ్)చెక్కును కాంగ్రెస్ మండల అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రవాణా & బీసీ సంక్షేమ శాఖ పొన్నం ప్రభాకర్ సహకారంతో అందజేయడం జరిగింది అన్నారు. మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బూస ప్రశాంత్, గ్రామ శాఖ అధ్యక్షులు రుద్ర మనోహర్, కిసాన్ సెల్ గ్రామ శాఖ భూస సంపత్, యూత్ కాంగ్రెస్ నాయకులు కుంట రాము పాల్గొన్నారు.




## ఆటలు మానసిక శారీరక ఆరోగ్యానికి దోహదం చేస్తాయి: సత్తు మల్లేష్

కరీంనగర్ రూరల్, జనవరి 15 (వాయిస్ టుడే): కొత్తపల్లి పట్టణంలో బాపూజీ యూత్ క్లబ్ అధ్యక్షులు పొన్నం సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో పొన్నం సాత్విక్ స్పాన్సర్షిప్ లో జరుగుతున్న 3 రోజుల క్రికెట్ టోర్నమెంట్ లో చివరి రోజు భాగంగా కొత్తపల్లి మునిసిపల్ చైర్మన్ రుద్ర రాజు మరియు మాజీ కొత్తపల్లి ఎంపీపీ వాసాల రమేష్, కరీంనగర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాచకొండ ప్రభాకర్ తో కలిసి కరీంనగర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ విజేతలకు (విన్నర్, రన్నర్) బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయాల చైర్మన్ సత్తు మల్లేష్ మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక ఎదుగుదలలో కీలక పాత్ర పోషిస్తాయి అని, కావున ప్రతి ఒక్కరూ వారికి ఇష్టమైన క్రీడలలో పాల్గొంటూ శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అన్నారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచిన ప్లేయర్ లకు బహుమతి మరియు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు.



## రిటైర్డ్ ఉద్యోగులకు గ్రంథాలయం ఏర్పాటు చేయండి

**– తెలంగాణ పెన్షనర్ అసోసియేషన్**

కరీంనగర్, జనవరి 15 (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా కలెక్టరేట్లో గల పెన్షనర్స్ భవన్లో పెన్షనర్లకు ఉపయోగపడెలా లైబ్రరీనీ ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు కేశవరెడ్డి మాట్లాడుతూ కలక్టరేట్ భవనంలో పెన్షనర్లకు ఉపయోగ పడేలా లైబ్రరీనీ ఏర్పాటు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ గ్రంథాలయ ఏర్పాటుకు సహకరిస్తానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిఎ జనరల్ సెక్రటరీ సెక్రటరీ లింగయ్య, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మిరాజం, నరసింహాచారి,ఎల్లయ్య, సుధాకర్,రాజయ్య, భూమయ్య, రాజు పాల్గొన్నారు.

## 24 గంటల నీటి భద్రత ప్రారంభోత్సవ కార్యక్రమ నిర్వహణ సభాస్థలి పరిశీలన



కరీంనగర్, జనవరి 15 (వాయిస్ టుడే): జనవరి 24, 2025 నుండి కరీంనగర్ పట్టణంలో స్మార్ట్ సిటీ మిషన్ కార్యక్రమం కింద 24×7 నీటి భద్రత కల్పించే తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీ మొదటి ప్రాంతంగా అవతరిస్తుంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్ శాసనసభ్యుడు గంగుల కమలాకర్ పాల్గొంటారు. ఈ కార్యక్రమం జరిగే సభాస్థలి ప్రదేశాన్ని నగర మేయర్ సునీల్ రావు కమిషనర్ చాయత్ బాజ్ పాయి తో కలిసి పరిశీలించారు. కరీంనగర్ పట్టణంలో స్మార్ట్ సిటీ మిషన్ కార్యక్రమం కింద చేపట్టిన పలు పథకాలు స్మార్ట్ సిటీ కార్యక్రమం కింద, ఎమ్ సికె సర్కస్ గ్రౌండ్స్ మరియు మల్టీపర్పస్ స్కూల్ గ్రౌండ్స్తో సహా ప్రభుత్వ ఓల్డ్ హైస్కూల్ గ్రౌండ్స్లోని బహిరంగ ప్రదేశాలను పార్కులు, అంబేద్కర్ స్టేడియంలోని స్పోర్ట్స్ కమర్షియల్ కాంప్లెక్స్ 24×7 నీటి లభ్యత వచ్చేలా మార్చింది. హౌసింగ్ బోర్డు కాలనీలో పైలట్ ప్రాతిపదికన సరఫరాకు ఎంపిక చేశారు. కరీంనగర్ పట్టణ ప్రజలకు 24×7 నీటి సరఫరా 2009 ఎన్నికలలో కరీంనగర్ శాసనసభ్యుడు గంగుల కమలాకర్ వాగ్దానం చేసిన చిరకాల స్వప్నం. శాసనసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఎంసీకేలోని జ్యోతినగర్ రిజర్వాయర్ పరిధిలో మీటర్లు బిగించి 24 గంటలూ నీటిని అందించే ట్రయల్ రన్ నిర్వహించారు. అయితే వివిధ కారణాల వల్ల అది కార్యరూపం దాల్చలేదు. అనంతరం హౌసింగ్ బోర్డు కాలనీ, కోతిరాంపూర్, భగత్నగర్ రిజర్వాయర్ పరిధుల్లో 24×7 నీటి సరఫరా జరిగేలా అధికారులు సర్వేలు నిర్వహించగా అది కూడా విఫలమైంది. చివరకు హౌసింగ్ బోర్డు కాలనీలో 24 గంటల నీటి సరఫరా కార్యక్రమం పైలెట్ ప్రాజెక్టు జనవరి 24 తేదిన కేంద్ర మంత్రులు మరియు రాష్ట్ర మంత్రుల చేతుల మీదుగా ప్రారంభించ బుడుతుంది. ఈ కార్యక్రమంలో డీఈ ఓం ప్రకాష్,స్థానిక కార్పొరేటర్ ఆకుల పద్మ ప్రకాష్ పాల్గొన్నారు.

## ఖమ్మంలో ఐ ఎఫ్ టి యు ప్రచార పోస్టర్ ఆవిష్కరణ

**కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి లిషేక్ సుభాహన్**

ఖమ్మం ,జనవరి 15 ( వాయిస్ టుడే): జనవరి 18న ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో జరిగే ఐ ఎఫ్ టి యు ఐక్యత సభ పోస్టర్ లను ఖమ్మం కూరగాయల మార్కెట్ లో ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ సుభాహన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల కనీస అవసరాలను తీర్చడానికి కూడ సమయం ఇవ్వకుండా తమ అధికార పీఠాలను ఎలా కాపాడుకోవాలో ఆలోచనె తప్ప కార్మిక వర్గానికి కానీ ప్రజలకు కానీ ఎన్నికల సందర్భంగా వారు ఇచ్చిన హామీలను కూడా గాలికి వదిలేసి అధికారాన్ని నిలబెట్టుకునే పనిలో ప్రభుత్వాలు ఉన్నాయి. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ లను అమలులోకి తెచ్చి పని గంటలు పెంచి కార్పొరేట్లకు ధన దాహం తీర్చేందుకు ఉద్యోగ కార్మిక వర్గాలపై ఒత్తిడి తెస్తుందాని, కార్మికుల హక్కులు 8 గంటల పని దినాలను బహటంగా ఉల్లంఘించే 4 లేబర్ కోడ్ ల అమలుకోసం మోడీ ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తుందాని అన్నారు. భారతదేశంలోని అనేక వర్గాల కార్మికులకు 12 గంటల పనిదినం అనేది ఒక వాస్తవంగా ఉంది రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు చేసిన కార్మిక చట్టాలను అవే అమలు చేయడం లేదు. 2025 మార్చి నుండి లేబర్ కోడ్లను అమలు చేయాలని వివిధ రాష్ట్ర సర్కార్లపై కేంద్రం ఒత్తిడి తెస్తుందని అన్నారు. ఈ విధానాన్ని తిప్పి కొట్టడానికి కార్మిక లోకం అంతా ఏకం కావాలన్నారు. గత నాలుగున్నర దశాబ్దాల కాల వ్యవధిలో ప్రత్యామ్నాయ కేంద్రంగా ఏర్పడిన ఐ ఎఫ్ టి యు బలమైన బలమైన కార్మికు ఉద్యమన్ని నిర్మించింది. నిలకడ కలిగిన నిర్మాణాత్మక పోరాటాల నిర్వహించింది. పలు విజయాలను సాధించింది. ఈ క్రమంలో ఐఎఫ్టియు సంస్థగతంగా అనేక ప్రతికూల పరిస్థితులను చవిచూసింది. ఆటుపోట్లకు లోనైంది చీలికలకు గురైంది.నేడు దేశ కార్మిక వర్గం ఎదుర్కొంటున్న ప్రతికూల పరిస్థితులు బావాసరుభ్యత కలిగిన విప్లవ కార్మికుల ఐక్యత ఆవశ్యకత నేపథ్యంలో ఐఎఫ్టియు సంస్థలు విలీనం అవుతున్నాయని వారన్నారు. ఈ విలీన సభను కార్మికులకం జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు గౌని మోహన్ రావు నరసయ్య, చంద్రం, భాస్కర్. భిక్షం, శ్రీను, మల్లికార్జున్, వెంకన్న,రమేష్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.




## నేల సారవంతానికి రైతులు పీఎస్బీ ని వినియోగించాలి

**వ్యవసాయ విస్తరణ అధికారి శిరిణ్మయి**

ఖమ్మం, జనవరి 15 ( వాయిస్ టుడే ): రైతులు పాస్పరస్ సాల్యూ బులైజింగ్ బ్యాక్టీరియా (పీఎస్బీ) వాడటం ద్వారా నేల సారవంతం అవుతుందని ఖమ్మం అర్బన్ వ్యవసాయ విస్తరణ అధికారి బాలబత్తుల శిరిణ్మయి అన్నారు. పీఎస్బీ వినియోగం ద్వారా వరి, పెసర పంటలలో అధిక ఆదాయాన్ని పొందవచ్చని అన్నారు. బుధవారం వి వెంకటయపాలెం రైతువేదికలో జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా రైతు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఫాస్పరస్-సొల్యూబిలైజింగ్ బ్యాక్టీరియా (పీఎస్బీ) వ్యవసాయానికి, కమతాల్లో మట్టి ఆరోగ్యానికి కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.ఇవి మట్టిలో ఉన్న అసొల్యూబుల్ ఫాస్పరస్ను పంటలు ఆహారం తీసుకోగలిగిన సొల్యూబుల్ రూపాలకు మార్చుతాయన్నారు. క్లస్టర్ లో ఈ పథకం ద్వారా 35 ఎకరాల్లో వరి, అపరాలు పండించే రైతులకు 50 శాతం సబ్సిడీతో పీఎస్బీని అందిస్తున్నామన్నారు. ఈ పీఎస్బీ ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్ పోటీలు



ఖమ్మం జనవరి 15 ( వాయిస్ టుడే ): ఖమ్మం నగరం 25వ డివిజన్ సి.పి.ఎం పార్టీ శాఖల ఆధ్వర్యంలో కుమ్మరి బజారులో ఆనంద ఉత్సాహాలతో సంక్రాంతి సంబరాలు ప్రారంభించిన మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంజాకు లక్ష్మీనారాయణ రావు సి.పి.ఎం రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీకాంత్ 25వ డివిజన్ కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ

ముగ్గుల పోటీలు,, మ్యూజికల్ చైర్ పోటీలకు పెద్ద సంఖ్యలో మహిళలు యువతీ యువకులు పాల్గొని సంక్రాంతి సంబరాలను కూచిపూడి నాట్యంతో చిన్నారులు మైథిలి. నిరుపమ లతోప్రారంభించి నారు పోటీలు అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవ సభలో ముఖ్య అతిథిగా విచ్చేసిన సి.పి.ఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు ప్రసంగిస్తూ సంక్రాంతి పండుగ అంటేనే రైతుల పండుగని ఢిల్లీలో రైతు నాయకుడు 48 రోజుల నుండి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా వ్యవసాయాన్ని కార్పొరేట్లకు ధారాతత్వం చేయుటకు కొత్త కొత్త చట్టాలను తీసుకొచ్చి రైతులను నడ్డి విరిచే విధంగా పనిచేస్తున్నాయి వీటిని తిప్పి కొట్టడానికి పంజాబ్ రైతాంగానికి మద్దతుగా మనందరం కలిసి ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు మరో వక్త సిపిఎం డివిజన్ సెక్రెటరీ వై విక్రమ్ ప్రసంగిస్తూ ఖమ్మం నగరంలో ఉన్నటువంటి సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లడానికి ఎన్ని నిర్బంధాలు ఎదురైన వాటిని పరిష్కరించడానికి ఉద్యమాలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమం 25వ డివిజన్ సీనియర్ నాయకులు చిలకమర్రి పుల్లారావు అధ్యక్షతన జరిగినది సభలో డివిజన్ నాయకులు జబ్బార్ బేగం కూరపాటి శ్రీనివాస రావు వన్ టౌన్ కార్యదర్శి నాగుల్ మీరా వన్ టౌన్ నాయకులు నాగిశెట్టి యాదగిరి ఉమ్మినేని రాంబాబు పుట్ట రవి సత్తార్మియా మహిళా సంఘం ఐద్వా వన్ టౌన్ అధ్యక్ష కార్యదర్శులు ఫరీదా భాగం అజిత శాఖ సభ్యులు నర్సింగ్ కృష్ణారావు బెందారపు రవి శ్రీలత శ్రీను పద్మ ముళ్లపాటి రామారావు కళావతి వెలిశెట్టి ఉష భవాని జడ్జెస్ గా అద్వకేట్ రామలక్ష్మి చల్ల భాగ్యశ్రీ పాల్గొన్నారు విజేతలకు పెద్ద ఎత్తున బహుమతి

# నాలుగు సంక్షేమ పథకాల సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, జనవరి - 15 ( వాయిస్ టుడే ): రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అమలుచేయనున్న 4 సంక్షేమ పథకాల క్షేత్ర స్థాయి సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వం అమలు చేయనున్న 4 పథకాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, క్రొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రభుత్వం విధి విధానాలు జారీచేసిందన్నారు. పథకాల అమలుపై అధికారులకు స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని, దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు పథకాల లబ్ధి పొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.

రైతు భరోసా క్రింద ప్రభుత్వం వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరాకు సంవత్సరానికి 12 వేలు ఇవ్వనుందని కలెక్టర్ అన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించాలన్నారు. జిల్లాలో మొత్తం 589 గ్రామాలు ఉండగా, 380 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయన్నారు. గ్రామాల వారిగా పాస్ బుక్ లను విభజించాలన్నారు. ఆర్ఐ, ఏఇఓ లు క్షేత్ర తనిఖీలు చేసి, వ్యవసాయ యోగ్యం, వ్యవసాయ యోగ్యం కాని భూముల గుర్తింపు చేయాలన్నారు. నివేదికలకు ఒక ఫార్మాట్ రూపొందించి, క్షేత్ర అధికారులకు అందజేయాలన్నారు.

నేటి నుండి (గురువారం) నుండి సర్వే ప్రారంభించి, ఈ నెల 1లోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ నెల 20 నుండి గ్రామ సభల నిర్వహణకు కార్యాచరణ చేయాలన్నారు. గ్రామ సభల్లో గ్రామ కార్యదర్శి తోపాటు, సంబంధిత శాఖ అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. గ్రామ సభ నిర్వహణకు విధి విధానాలు ఖచ్చితంగా పాటించాలని, వీడియోగ్రఫీ చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ నెల 21, 22 తేదీల్లో తహసీల్దార్, మండల వ్యవసాయ అధికారులు రీ వెరిఫై చేయాలని కలెక్టర్ తెలిపారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించి సంవత్సరానికి 12 వేలు, రెండు విడతలుగా లబ్ధిదారులకు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఉపాధిహామీ జాబ్ కార్డు ఉండి, భూమిలేక, గత సంవత్సరం కనీసం 20 రోజులు ఉపాధిహామీ పనులు చేసిన వారికి ఆత్మీయ భరోసా పథకానికి అర్హులన్నారు. లబ్ధిదారులకు జాబ్ కార్డ్ లో భూమి వుండకూడదన్నారు. పథక సర్వే ఈ నెల 18లోగా పూర్తిచేసి, 20న చేపట్టే గ్రామ సభల్లో ప్రజల ముందు ఉంచాలన్నారు.

క్రొత్త రేషన్ కార్డుల జారీకి మండల స్థాయిలో ఎంపిడివో లు, మునిసిపల్ కమీషనర్ లు, జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్, జిల్లా పౌరసరఫరాల అధికారి ధృవీకరణ బాధ్యత ఉంటుందన్నారు. ప్రభుత్వం నుండి జారీచేసిన ఫార్మాట్ లో సర్వే నివేదిక సమర్పించాలన్నారు. ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు అర్హుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే జిల్లా వ్యాప్తంగా ముగింపు దశకు చేరిందన్నారు. సర్వే సమయంలో ఒక గ్రామం/ప్రాంతంలో ఉన్న కాని, లబ్దిదారునికి భూమి ఏ గ్రామం/ప్రాంతంలో ఉంటే, ఆయా గ్రామ/ప్రాంతాల్లో మంజూరులు ఇవ్వాలన్నారు. ప్రతి దశలో ప్రభుత్వ మార్గదర్శకాలు తూ. చ. తప్పకుండా పాటించాలన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా తనిఖీలు పకడ్బందీగా చేయాలన్నారు. మొదటి విడతలో నిరుపేదలకు ప్రాధాన్యం ఇవ్వాలని, జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్ష లో డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, డిసిఎస్ఓ చందన్ కుమార్, డీఏఓ పుల్లయ్య, పిడి హౌజింగ్ బి. శ్రీనివాస్, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, డీఎల్పిఓ రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

### తహశీల్దార్ సునీతా ఎలిజిబెత్

ముదిగొండ మండలం జనవరి 15 వాయిస్ టుడే : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ముదిగొండ మండలం కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీడీఓ మరియు తహశీల్దార్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలు రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు మొదలగు పథకాల గురించి మండల కేంద్రంలోని రైతు వేదికలో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పంచాయితీ అధికారి ఆశాలత హాజరయ్యారు. ఈ సమావేశంలో భాగంగా తహశీల్దార్ సునీతా ఎలిజిబెత్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందేలా గ్రామ పంచాయతీ సెక్రటరీలు గ్రామస్తులతో ఒక కుటుంబంలా అందరూ తెలిసి ఉంటారు కాబట్టి నిజమైన లబ్ధి దారులను ఎంపిక చేయాలని వారి వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్లు సెక్రటరీలకి అందుబాటులో ఉంటారని తహశీల్దార్ సునీతా ఎలిజిబెత్ అన్నారు అందరూ కలిసి కట్టుగా పని చేస్తూ అలాగే రాబోయే పది రోజులు అధికారులు అందరం కూడా కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి అర్హులను ఎంపిక చేయాలని ఎక్కడా లోపాలకు తావు లేకుండా చూడాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిణి విజయలక్ష్మీ,యంపీడీఓ శ్రీధర్ స్వామి, ఇరిగేషన్ డిఈ రాంబాబు, ఏవో వేణు యాదవ్ , ఎంపీవో కిషోర్,ఏపీవో రంగనాయకమ్మ,పంచాయతీ కార్యదర్శి లు , ఏఈవోలు, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ ని కలిసిన వీరస్వామి

ముదిగొండ మండలం జనవరి 15 వాయిస్ టుడే : ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన యెరగర్ల హనుమంతరావు ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ముదిగొండ మండల యాదవ సంఘం మండల అధ్యక్షులు ధనియాకుల వీరస్వామి వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకేతో అభినందించారు.వారి వెంట అమరబోయిన వీరబాబు,బట్టు మధు,మొరిమేకల నాగేశ్వరరావు,రాంబాబు, జీ.శ్రీనివాసరావు, ఎమ్ కొండలరావు,పి రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## మండలంలో ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ



ముదిగొండ మండలం జనవరి 15 వాయిస్ టుడే : ముదిగొండ మండలంలో ఐద్వా ఆధ్వర్యంలో చిరుమర్రి, ముదిగొండ, సువర్ణపురం గ్రామాల్లో సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటిల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బండి పద్మ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా మహిళలు ఐక్యత కోసమే ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఎవరికీ ప్రైజ్ వచ్చిన అందరూ ప్రోత్సహించాలి తప్ప రాని వాళ్ళు బాధ పడవద్దని అందరు ఐక్యత తో ముందుకు పోవాలని అన్నారు అలాగే రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండి రమేష్ మాట్లాడుతూ ఇది రైతులపండగ అనిరైతులు ఐక్యత తో పోరాడాలని మన కోసం రైతు సంఘం నాయకులు జగ్జత్ సింగ్ 50రోజులు గా దీక్ష చేస్తున్నాడని అతనికి మద్దతుగా అందరు పోరాటం లో కీ రావాలని అప్పుడే సంక్రాంతి వెలుగులు రైతుకు కనపడుతుంది అని అన్నారు ఈ కార్యక్రమం లో డివిజన్ కార్యదర్శి పయ్యావుల ప్రభావతి, మండల అధ్యక్షులు మందరపు పద్మ, కార్యదర్శి కోలేటి అరుణ, రైతు సంఘం కార్యదర్శి కోలేటి ఉపేందర్ రావు, నాయకులు బట్టు పురుషోత్తం, మంకెన దామోదర్, మందరపు వెంకన్న, సామినేని రామారావు, వె కా స కార్యదర్శి వేల్పుల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్‌లో షార్ట్ సర్క్యూట్‌పై మంత్రి తుమ్మల ఆరా

### తక్షణమే అధికార యంత్రాంగం సంఘటన స్థలానికి చేరుకోవాలని ఆదేశం

ఖమ్మం జనవరి 15 ( వాయిస్ టుడే ): ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం రాత్రి జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌పై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరా తీశారు. ఖమ్మం మార్కెట్‌లో వ్యాపారులకు చెందిన పత్తి బస్తాలు షార్ట్ సర్క్యూట్‌తో ధగ్ధం కాగా... సంఘటన విషయం తెలిసిన మంత్రి తుమ్మల గ అధికార యంత్రాంగాన్ని సంఘటన స్థలానికి చేరుకోవాలని ఆదేశించారు.పోలీస్ కమిషనర్ సునీల్‌దత్‌తో మాట్లాడటంతో ఇతర అధికార యంత్రాంగాన్ని సైతం అప్రమత్తం చేశారు. మార్కెటింగ్, ఫైర్, పోలీస్ అధికారులు సంఘటన స్థలానికి వెళ్ళిన పూర్తి వివరాలు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. ఈ విషయంమై నూతనంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎన్నికైన యరగర్ల హన్మంతరావు, వైస్‌చైర్మన్ తల్లాడ రమేష్‌లను సైతం మార్కెట్‌ను సందర్శించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

### సంఘటనపై ఆరా తీయండి

మార్కెట్‌లో జరిగిన సంఘటన ఏ విధంగా జరిగింది.. ఏ సమయంలో జరిగింది.. ఇందుకు గల కారణాలను సైతం క్షుణ్ణంగా తెలుసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గాఢ ఆదేశించారు. సెలవు రోజుల్లో ఈ సంఘటన జరగటంపై సుధీర్ఘంగా వివరాలు సేకరించి నివేదిక ఇవ్వాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు.



## 27డివిజన్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీలు

### పోటీలను నిర్వహించిన కార్పొరేటర్ అనిల్ కుమార్

వరంగల్ ( వాయిస్ టుడే ) జనవరి 15: సంక్రాతి పర్వదిన వేడుకలను పురస్కరించుకొని 27వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ చింతకుల అనిల్ కుమార్ ముగ్గుల పోటీల నీ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ ముగ్గుల పోటీల ను గత 19 సంవత్సరాలుగా నిర్విరామంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాటి 60 మంది పోటీదారులతో ప్రారంభమైన ఈ పోటీలు నేడు 650 మంది పోటీదారులు పాల్గొన్నరని, డివిజన్లో నివసిస్తున్న ప్రతి ఇంటి ముందు వేసే ముగ్గులన్నీ పరిశీలించి, ఈ పోటీలో ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు 650 మంది కి తగిన బహుమతులు ఇచ్చి వారిని ప్రోత్సహించే విధంగా ఒకరు తక్కువ ఒకరు ఎక్కువ అనే భేదాభిప్రాయాలు రాకుండా వారిని సమన్వయంతో సోదరా భావంతో ప్రోత్సహించడం జరుగుతుందని,తను తన సోదరుడు సునీల్ కుమార్ సమన్వయకర్తలుగా ఉంటూ ప్రతి సంవత్సరం వారికి బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందనీ అయన తెలిపారు.ఈ కార్యక్రమం వాసవి ఇంటర్నేషనల్ క్లబ్, సంస్కార భారతి,వారి సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ కాంగ్రెస్ నాయకులు ఎండి అయబ్, డాక్టర్ బందెల మోహన్ రావు ,కుమారస్వామి, రాయుళ్ల రవి, కుచన కాంతి కుమార్, కూచన ప్రశాంతి, రాజేశ్వరరావు, మల్లయ్య , గురుదేవ్, విజయలక్ష్మి, పోటీదారులు ప్రజలు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# ఎంపీ.ధర్మపురి అరవింద్‌కు మంత్రి తుమ్మల బహిరంగ లేఖ

ఖమ్మం బ్యూరో , జనవరి 15 ( వాయిస్ టుడే): నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకటించిన సందర్భంగా నాపై మీరు చేసిన అనుచిత వ్యాఖ్యలపట్ల తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తూ... ధర్మపురి అరవింద్ నిజామాబాద్ రైతుల సుదీర్ఘ పోరాటం, చిరకాల నిరీక్షణ తర్వాత కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డు ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగానే కాక, ఒక రైతుగా నాకు ఎంతో ఆనందాన్ని కలిగించిన అంశం ఇది. ఈ సందర్భంగా... పార్టీ, ప్రభుత్వంతో నిమిత్తం లేకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశాను. ఈ సందర్భంగానా రాజకీయ జీవితం గురించి మీరు చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం...ఆక్షేపణీయం. ఈ స్థాయికి దిగజారి మీరు మాట్లాడతారని నేను ఊహించలేదు. నా రాజకీయ ప్రస్థానం పట్ల అవగాహన రాహిత్యమో, సమాచార లోపమో తెలియదు కానీ మీ వ్యాఖ్యలు ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదు.

1983 నుండి ఈ నాటి వరకు నా రాజకీయ జీవితం తెరచిన పుస్తకం. పదవుల కోసం, పార్టీ టికెట్ల కోసం ఏ నాడు, ఏ నాయకుడి వద్ద నేను మోకరిల్లింది లేదు... ఆత్మగౌరవాన్ని అమ్ముకున్నది లేదు. 40 ఏళ్ల నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో ప్రతిక్షణం ప్రజాహితమే తప్ప వ్యక్తిగత స్వార్థం లేదు... ఇకపై ఉండబోదు కూడా! ఆ నాడు నందమూరి తారక రామారావు లాంటి మహానుభావుడి నుండి నేడు రేవంత్ రెడ్డి వరకు ఏ కేబినెట్ లో పని చేసినా, ఏ హోదాలో విధులు నిర్వర్తించినా రాష్ట్ర అభివృద్ధి, రైతులు సంక్షేమం, పేదల పక్షపాతం తప్ప నాకు మరో ఎజెండా లేదు. చంద్రబాబు నాయుడు



కావచ్చు... చంద్రశేఖర్ రావు కావచ్చు...రాజకీయంగా, సిద్ధాంత పరంగా నాతో విభేదించవచ్చు కానీ... ప్రజల పట్ల, రాష్ట్రం పట్ల నా కమిట్ మెంట్ ను ప్రశ్నించలేదు. నాయకుడు ఎవరైనా, పార్టీ ఏదైనా ప్రజాహితమే నా అభిమతంగా పని చేశాను. నన్ను పార్టీలో చేర్చుకోండి, నాకు టికెట్ ఇవ్వండి, నాకు పదవి ఇవ్వండి అని ఈ 40 ఏళ్ల ప్రయాణంలో ఏ నాడు, ఎవరిని అడిగింది లేదు. నా వల్ల సమాజానికి మంచి జరగుతుంది, నా పని తీరుతో రాష్ట్రానికి మేలు జరుగుతుంది అని భావించి, విశ్వసించి ఆయా పార్టీలు, నాయకులు నన్ను కోరుకున్నారు, ప్రజలు ఆదరించారు తప్ప... నేను ఏ పార్టీ గుమ్మం ముందు, ఏ నాయకుడు వద్ద సాగిలపడింది లేదు.

ఈ 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఉమ్మడి రాష్ట్రంలోనైనా, తెలంగాణ రాష్ట్రంలోనైనా ఏ మూలకు వెళ్లినా అక్కడ అభివృద్ధి ఆనవాళ్లలో నా గుర్తులు కనిపిస్తాయి. సాగునీటి ప్రాజెక్టులైనా, జాతీయ రహదారులైనా వాటి నిర్మాణంలో నా పాత్ర, నా శ్రమ ఉంటుంది. శిలా ఫలకాలపై నా పేరు కనిపిస్తుంది.

మీరు పుట్టి పెరిగిన నిజామాబాద్ జిల్లాలోనే కౌలాస్ నాలా, సింగీతం కల్యాణి, లక్ష్మీ కెనాల్, శారదా సాగర్, లక్ష్మీ సాగర్, ఇందల్వాయి, గుత్ప లిఫ్ట్ ఇరిగేషన్ రూపకల్పన నుండి పూర్తి చేయడం వరకు ఉమ్మడి రాష్ట్రంలో నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు జరిగినవే. ఆ సమయంలో మీ నాన్న ఉన్నారు, మీరు ఎక్కడ, ఏ పార్టీలో ఉన్నారో కూడా నాకు తెలియదు. స్వర్గీయ -పీవీ నర్సింహారావు హయాంలో వరద కాల్వ మంజూరు చేయించడంలో నా పాత్ర గురించి మీ జిల్లా ప్రజలను, నాయకులను అడిగి తెలుసుకుంటే మంచిది.

ప్రస్తుతం రాష్ట్రంలో నిర్మాణమైన, నిర్మాణంలో ఉన్న ఏ జాతీయ రహదారి తీసుకున్నా వాటి మంజూరులో, నిర్మాణంలో నా ప్రయత్నం, ప్రమేయం ఉంది. మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ నుండి కేంద్ర మంత్రులుగా పని చేసిన, చేస్తున్న నితిన్ గడ్కరి ని, కిషన్ రెడ్డి ని అడిగితే నా పాత్ర, ప్రమేయం గురించి వారే చెబుతారు.

నా రాజకీయ జీవితం, నా వ్యక్తిత్వం గురించి మీ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ విద్యాసాగర్ రావు ని, శ్రీ లక్ష్మణ్ ని, శ్రీ బండారు దత్తాత్రేయ ని అడిగి తెలుసుకోండి. ముఖ్యమంత్రులు ఎవరైనా, వారి సహకారం తీసుకుని రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేశాను. జైకా నిధులతో ఓ ఆర్ ఆర్ ప్రారంభించడం వెనుక నా పాత్ర ఉంది. రాష్ట్రంలో నిర్మించిన అన్ని రహదారులు, నీటిపారుదల ప్రాజెక్టులు (కాళేశ్వరం మినహా) నా ప్రమేయం లేకుండా జరిగింది లేదు.

మీరు మొదటి సారి ఎన్నికల్లో నిలబడినప్పుడు, ప్రజలకు రాసిచ్చిన బాండ్ పేపరు గురించి నేనెక్కడా ప్రస్తావించలేదు. ఎందుకంటే అప్పుడు నేను నిర్వహిస్తున్న మంత్రిత్వ శాఖకు సంబంధం లేదు. తాజాగా నేను వ్యవసాయ శాఖ మంత్రి హోదాలో జాతీయ పసుపు బోర్డు సాధించుకోవడం నా బాధ్యతగా భావించి కేంద్రంపై ఒత్తిడి తెస్తూ వచ్చాను. పసుపు బోర్డు ప్రకటించిన సందర్భంగా ప్రధాన మంత్రి కి ధన్యవాదాలు తెలిపాను. దీంట్లో మీకున్న అభ్యంతరం ఏమిటి? మీ ఆవేదన, ఆక్రోశం దేని కోసం? బోర్డు ప్రకటన, ఏర్పాటు విషయంలో మీరు సమాఖ్య స్ఫూర్తిని ప్రదర్శించలేదు. ఐనా రైతుల ప్రయోజనాల దృష్ట్యా మేం సంయమనం పాటించాం. రాష్ట్ర ప్రభుత్వం తరపున బోర్డు ఏర్పాటు విషయంలో తగినంత సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నామని ఇదివరకే తెలియజేశాం. ఇక బోధన్ చక్కెర కర్మాగారం గురించి మీరు ప్రస్తావించారు. అది రాష్ట్ర పరిశ్రమల శాఖ పరిధిలోని అంశం. ఐనా మంత్రివర్గ సభ్యుడిగా నా వంతు ప్రయత్నం చేస్తాను. సంబంధిత మంత్రితో మాట్లాడి, ఏం చేయాలి, ఎలా చేయాలో అది చేస్తాం. ఈ నేపథ్యంలో... స్థాయి దిగజార్చుకుని మీరు మాట్లాడిన మాటలు సరైనవి కావుఅని నేను భావిస్తున్నాను. రెండు పర్యాయాలు లోక్ సభ సభ్యుడిగా ఎన్నికైన మీరు ఇంతటి అధమ భాషను వాడటం సభ్యత అనిపించుకోదు. పరిపక్వతలేని మాటలు మాట్లడకుండా, కొద్దిగా సహనంతో, రాజకీయ పరిజానంతో మాట్లాడితే బాగుంటుందని హితవు పలుకుతున్నాను. మీ వ్యాఖ్యల పట్ల తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తూ... వాటిని మీ విజ్ఞతకే వదిలేస్తున్నాను.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా పటిష్ట కార్యాచరణ

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**సందేహాలను నివృత్తి కొరకు టోల్ ఫ్రీనెంబర్ 1800 425 3424 ఏర్పాటు.**

**జనవరి 26 నుంచి నాలుగు నూతన పథకాల అమలు**

**జిల్లా ప్రజలు ఎలాంటి అపోహలను నమ్మొద్దు**




వరంగల్ ( వాయిస్ టుడే ) జనవరి 15: అర్హులందరికి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు చేరేలా పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నట్లు, అందుకు గాను ఈ నెల 16 నుండి 20 వరకు నిర్వహించే క్షేత్ర స్థాయి పరిశీలన, 21 నుండి 25 వరకు గ్రామ, వార్డు సభలకు జిల్లా ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా నేడోక ఒక ప్రకటనలో తెలిపారు.

నాలుగు పథకాల క్షేత్ర స్థాయిలో పరిశీలన, గ్రామసభల నిర్వహణకు జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి ను జిల్లా నోడల్ అధికారిగా నియమించినట్లు, పథకాల వారిగా రైతు బంధు కు జిల్లా వ్యవసాయ అధికారిని, ఇందిరమ్మ ఆత్మీయ పథకానికి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డిఆర్డిఓ)ను, రేషన్ కార్డులకు జిల్లా పౌరసరఫరాల అధికారి, ఇందిరమ్మ ఇండ్ల పథకానికి జిల్లా పరిషత్తు సీఈవో ను నోడల్ అధికారిగా నియమించినట్లు కలెక్టర్ తెలిపారు.

జిల్లాలోని 11 మండలాలు, 32 జిడబ్ల్యూ ఎంసీ వార్డులు, నర్సంపేట, వర్ధన్నపేట వార్డులకు మండల ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో బృందాలను నియమించడం జరిగిందన్నారు.

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించనుందని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పంట వేసినా, వేయక పోయినా అందుతుందని, రైతులు అనవసర అపోహలు పెట్టుకోవద్దని, రైతు భరోసా పథకానికి ఎటువంటి పరిమితులు లేవని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు 12 వేలు పెట్టుబడి సహాయం ప్రభుత్వం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12 వేలు రూపాయలను అందించనున్నట్లు, ఒక్కో విడతకు 6 వేల చొప్పున రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించనుందని, 2023-24 సంవత్సరానికి ఉపాధి హామీ క్రింద పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలు గా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకారం పరిశీలిస్తూ భూమిలేని కుటుంబాలను ఎంపిక చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ద్వారా సొంత భూమి ఉండి ఇండ్లు లేని కుటుంబాల జాబితాను సిద్ధం చేశామని అన్నారు. జనవరి 16 నుండి 20 వరకు గ్రామ, వార్డులలో ఆయా బృందాలు క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తారని, జనవరి 21 నుండి 25 వరకు గ్రామ, వార్డు సభలు నిర్వహించి అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని, అర్హుల జాబితా గ్రామాల వారీగా సిద్ధం చేసిన తర్వాత, ఏ గ్రామంలో ఎంత మంది అర్హులకు మొదటి విడత ఇల్లు అందించాలనేది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల ప్రభుత్వ సంక్షేమ పథకాల పై సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులను,

ఎం పి డి ఓ లను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని లేదా కలెక్టరేట్లోనీ కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 3424 కు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.



## ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహణ

వాయిస్ టుడే తొర్రూర్ జనవరి 15: తొర్రూరు మండల కేంద్రంలో పాఠశాలలో హనుమాడ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు అట్టహాసంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్న మహిళలు తమ ప్రతిభను ప్రదర్శించారు. సాంప్రదాయ ఆచారాలను, కళాత్మక నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ పోటీలు నిర్వహించబడ్డాయి. విజేతలకు బహుమతులు పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా అందజేసారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సాంస్కృతిక విలువలు సాంప్రదాయ కళారూపాలను ప్రోత్సహించడం సమాజంలో సానుకూలతను పెంచుతుందని, ముఖ్యంగా మహిళల సృజనాత్మకతకు ప్రోత్సాహం కల్పించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసం పెరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. కళారూపాల సంరక్షణ ముత్యాల ముగ్గుల వంటి భారతీయ సంప్రదాయ కళల ప్రాధాన్యతను గుర్తించి, భవిష్యత్ తరాలకు అవగాహన కల్పించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలకమని వారు పేర్కొన్నారు. సమాజ సేవలో భాగస్వామ్యం హనుమాడ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న ఈ ప్రయత్నం ఇతరులకు ప్రేరణగా నిలుస్తుందని, సామాజిక సేవలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పోటీల్లో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేస్తూ, విజేతల ప్రతిభను ప్రశంసించారు. ఈ కార్యక్రమం స్థానికంగా మంచి స్పందన పొందింది. ఇది కేవలం సాంస్కృతిక కార్యక్రమమే కాకుండా, మహిళల సామర్థ్యాలను వెలికితీసే ప్రయత్నంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మహిళ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## మెటుపల్లి సబ్ రిజిస్ట్రార్ డాకుమెంట్ రైటర్ అసిస్టెంట్ రవి అనే వ్యక్తి 5 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 15: తన భూమి మార్ట్ గేజ్ కోసం ఇటీవల సబ్ రిజిస్ట్రార్ అసీఫొద్దీన్ ను సంప్రదించిన ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన సుంకె విష్ణు అనే వ్యక్తి పని పూర్తి కావాలంటే ఆఫీసులోని రైటర్ రవిని కలవాలని సూచించిన సబ్ రిజిస్ట్రార్ భూమి మార్ట్ గేజ్ చేసేందుకు 10 వేల రూపాయలు ఇవ్వాలని కోరిన రైటర్ రవి చివరకు 5000 ఇచ్చేందుకు ఒప్పుకున్న విష్ణు రవికి 5000 రూపాయలు లంచం ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు. సబ్ రిజిస్ట్రార్ అసీఫోద్దీన్, ఔట్సోర్సింగ్ ఉద్యోగి రవితో పాటు డాక్యుమెంట్ రైటర్ రవి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఏసీబీ అధికారులు.



## ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయం



వాయిస్ టుడే తొర్రూర్ జనవరి 15: మండలంలోని సోమవారం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముత్యాల ముగ్గుల పోటీలు అట్టహాసంగా నిర్వహించడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి లు అన్నారు. సోమారం గ్రామస్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ఉత్సాహం మన సంస్కృతిని, సంప్రదాయాలను పరిరక్షించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.

ముత్యాల ముగ్గులు మన సంప్రదాయానికి అద్దం పట్టే కళారూపమని, మహిళల సృజనాత్మకతను చాటిచెప్పే మార్గమని అన్నారు. ఈ పోటీల ద్వారా మహిళలకు తమ ప్రతిభను ప్రదర్శించడానికి మంచి వేదిక కల్పించబడిందని, మహిళలు ప్రతిభ కనబరిచి మరింతగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్, మండల అధ్యక్షుడు సూచు సంతోష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, జిల్లా నాయకులు బహుమతుల దాత, కాంట్రాక్టర్ చింతకుంట శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు సహదేవ్, మాజీ సర్పంచ్ తమ్మడపల్లి సంపత్,యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి మునిగేటి గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.



## లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి7న చలో హైదరాబాద్**

**వేములపల్లి లో డప్పులతో మాదిగలు ప్రచారం**

దంతాలపల్లి జనవరి15(వాయిస్ టుడే):- మండలంలోని వేములపల్లి గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో చేలో హైదరాబాద్ ఫిబ్రవరి 07 విజయవంతం కోసం గ్రామాల్లో డప్పులతో మాదిగల కళా ప్రదర్శన నిర్వహించారు. మాదిగలకు ఇచ్చిన మాట ప్రకార%శీ% ఏ బి సి డి వర్గీకరణ చెయ్యాలని కోరారు. మాదిగ రిజర్వేషన్ కొరకు మాధిగప్రజనీకాం అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ గౌరవ నాయకులు గుమ్మడవెల్లి వెంకన్న బాబు,పంతం విజయేందర్, గుమ్మడవెల్లి పర్శయా, గుమ్మడవెల్లి ఉప్పలయ్యా,గుమ్మడవెల్లి పర్శయ్య చింతకింది వెంకన్న, గుమ్మడవెల్లి ఎల్లయ్య,గుమ్మడవెల్లి సాలయ్య,గుమ్మడవెల్లి వీరస్వామి తడితరులపాల్గొన్నారు. ఈ సందర్భంగా మాదిగ డప్పు కళాకారుల నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించడం జరిగింది. గుమ్మవేల్లి శ్రీకాంత్ అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు నవిల ప్రశాంత్ ప్రశాంత్ ప్రధాన కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య వెంకన్న సహాయ కార్యదర్శి అనిల్ గౌరవ సలహాదారు గుమ్మడవెల్లి రవి, గుమ్మడవెల్లి ఎల్లయ్య గుమ్మడవెల్లి రవి,గుమ్మడవెల్లి ఉప్పలయ్యా.

## ఎస్సీ ఎస్టీ బీసీ సాధారణ గురుకులాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి వివిధ తరగతులలో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

జగిత్యాల్.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి15: ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల బలోపేతానికి కృషి చేస్తుందని,విద్యార్థులకు నాణ్యమైన భోజనానికి 40 శాతం డైట్ చార్జీలు పెంచడం జరిగింది అని అన్నారు. జిల్లా అధికారులను సైతం గురుకులాలో ఒక రోజు బస చేయాలని బాధ్యతలు అప్పజెప్పారని అన్నారు. అర్హులైన విద్యార్థులు ఫిబ్రవరి 1వ తేదీలోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అవసరమైన ధృవపత్రాల సత్వర జారీ కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సహయ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు అందుబాటులో ఉంటారని అవసరమైన వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ గురుకుల ప్రిన్సిపాల్ సునీత,నాయకులు మనోహర్ రెడ్డి,రాజేందర్ రెడ్డి,,దుమల రాజ్ కుమార్,సొల్లు సురేందర్,శేఖర్ గౌడ్,రమణ రావు,గుమ్ముల అంజయ్య, కుడుకల లక్ష్మణ్,జుంబర్తి శంకర్, పుల్ల మల్లయ్య, కొలగానీసత్యం, రవి, వెంకటేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నాయకులు నాగపూరి సారంగపాణి 25వ వర్ధంతి కార్యక్రమం



వరంగల్ ( వాయిస్ టుడే ) జనవరి 15 : అండర్ రైల్వే గేట్ కరిమాబాద్ దివంగత ప్రముఖ కాంగ్రెస్ నాయకులు నాగపూరి సారంగపాణి 25,వ వర్ధంతి కార్యక్రమన్ని అయన అభిమానులు శ్రేయోభిలాషులు బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉరుసు దసరా ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు గోనె రాంప్రసాద్ కరిమాబాద్ సుభాష్ సెంటర్ లో గల అయన విగ్రహనికి పూల మాలవేసి నివాళులు అర్పించారు

## క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**అండగా ఉంటా: ఎమ్మెల్యే నాయిని**



వాయిస్ టుడే, హనుమకొండ: సంక్రాంతి పండుగ సందర్భంగా వాయిస్ టుడే దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను వరంగల్ పశ్చిమనియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాస్తవ వార్తలను రాస్తున్న వాయిస్ టుడే దినపత్రిక కు అండగా ఉంటానని హామీనిచ్చారు. పత్రికలు ఎప్పుడూ ప్రజల పక్షాన ఉంటూ వాస్తవలకు అనుగుణంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, మాజీ మేయర్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కార్పొరేటర్లు మానస రాంప్రసాద్, విజయ శ్రీ రజాలీ, చీకటి అరుణ ఆనంద్, నాయకులు బట్టి శ్రీనివాస్, ఈ.వి శ్రీనివాస్, బంక సంపత్ సరళ, డాక్టర్ రామకృష్ణ, తాడిశెట్టి విద్యాసాగర్, రవీందర్, అంకుస్, నాగరాజు, తాళ్లపల్లి విజయ్ కుమార్, సుధాకర్, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



## అన్నారం ఉర్సు ఉత్సవాలకు గిలాఫ్ పంపించిన చల్లా

**అన్నారం షరీఫ్ దర్గా మత సామరస్యానికి ప్రతీక**

హనుమకొండ, వాయిస్ టుడే: పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ ఉర్సు ఉత్సవాలు నేడు, రేపు జరగనున్న సందర్భంగా బుధవారం పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి హనుమకొండ లోని తన స్వగృహం నుండి అన్నారం యాఖుబ్ షరీఫ్ దర్గా కు గిలాఫ్ చాదర్ ను సమర్పించుటకు జిల్లా మైనారిటీ నాయకుల ద్వారా పంపించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ అన్నారం షరీఫ్ దర్గా మత సామరస్యానికి ప్రతీక అని, ఆ దేవుడి ఆశీస్సులతో అందరు సోదరభావంతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు నయీమోద్దీన్, దామెర మాజీ వైస్ ఎంపిపి జాకిర్ అలి, జిల్లా మైనారిటీ నాయకులు జలాలొద్దిన్, ఇస్మాయిల్ ,సంగెం మాజీ కో అప్షన్ మన్సూర్ అలీ, స్షకీల్, సలీమ్, ఆరీఫ్, అజ్మత్, ఆబిద్, ఇక్బాల్, మహమ్మద్ ఖైరత్ ,ఆఫ్రోజ్, అమీనా బీ, కరీమాబీ, ఆత్మకూరు దామెర అధ్యక్షులు సంజీవరెడ్డి, గండు రాము, పెద్దాపురం సొసైటీ చైర్మన్ బొల్లు రాజు, కొగిలివాయి ఎంపిటిసి కిరణ్, మాజీ సర్పంచ్ రఘుపతి రెడ్డి పాల్గొన్నారు.




## మానవసేవే.. మాధవసేవ

వాయిస్ టుడే తొర్రూర్ జనవరి 15: మానవసేవే మాధవసేవ అని నెహ్రూ యువ కేంద్రం వరంగల్ సూపరిండెంట్ బానోత్ దేవిలాల్ అన్నారు. స్వామి వివేకానంద జయంతి వారోత్సవాలలో భాగంగా నెహ్రూ యువ కేంద్రం వరంగల్ జిల్లా యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ ఆదేశాల మేరకు సమాజసేవ దినోత్సవాన్ని పురస్కరించుకుని తొర్రూరు డివిజన్ కేంద్రంలోని నిర్మల హాస్పిటల్, రాజేందర్ రెడ్డి హాస్పిటల్ లో రోగులకు, ముత్యాలమ్మ గుడి పక్కకున్న గుడిసెలలో నివసిస్తున్న నిరాశ్రయులకు, గోశాలలో గోవులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేవిలాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని మర్చిపోకుండా తమ వంతు సమాజసేవకు పాటు పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్మల హాస్పిటల్ డాక్టర్ రంజిత్ కుమార్, నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోతు వీరన్న నాయక్, యూత్ ప్రధాన కార్యదర్శి లునావత్ అఖిల్, బానోతు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసాను రూ 15 వేలు వానాకాలం పంటతో కలిపి రైతుల ఖాతాల్లో జమ చేయాలి

## తెలంగాణ రైతు సంఘం



కోదాడ, జనవరి15 (వాయిస్ టుడేప్రతినిది): రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రైతాంగానికి రైతు భరోసా ఏటా ఎకరాకు రూ. 15 వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చింది కానీ రాష్ట్ర క్యాబినెట్ రూ 12 వేలు చెల్లిస్తామని నిర్ణయించడం అన్యాయమని తెలంగాణ రైతు సంఘం నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, ఏనుగుల వీరాంజనేయులు అన్నారు. రైతాంగ ఆత్మహత్యలకు కనీస మద్దతు ధర లభించకపోవడం, అప్పుల బారిన పడడం అని స్వామినాథన్ కమిషన్ గుర్తించిందనీ. రైతన్న ఆత్మహత్యలు అరికట్టడానికి గత ప్రభుత్వం రైతు భరోసాను ప్రకటించిందనీ. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతాంగ ఓట్లు ఆకర్షించడానికి కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతు భరోసాకు ఏటా ఎకరాకు రూ 15 వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చిందనీ. అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా వానాకాలం సీజన్ రైతు భరోసాకు ఎకరాకు రూ 7,500 ఇవ్వలేదనీ. ఇస్తారో లేదో స్పష్టత లేదు. అయితే రైతాంగం పంటలు సాగు చేయడానికి అప్పులు చేసి మరీ పెట్టుబడి పెట్టారనీ. వానాకాలం సీజన్ అయిపోయి రాష్ట్రంలో యాసంగి పంటలు సాగవుతున్నాయి. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన హామీ రూ.15 వేలుని కాదని రూ.12,000 ప్రకటించడం అన్యాయమ నీ,రాష్ట్ర క్యాబినెట్ పునర్ ఆలోచించి రైతు భరోసా కింద ఏటా ఎకరాకు రూ. 15,000 అందించాలి. వానాకాలంలో రైతు భరోసా డబ్బులు రైతాంగం ఖాతాలో వేయాలి. ప్రభుత్వం తన ఆలోచన మార్చుకోకపోతే రైతాంగంలో వ్యతిరేకత పెరిగి జరిగే పరిణామాలకు ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని వెంకటేశ్వరరావు, వీరాంజనేయులు తెలిపారు.



## జిల్లా ఆస్పత్రిలో సీజర్‌తో రోగి హల్‌చల్

కామారెడ్డి వాయిస్ టుడే జనవరి 15: కామారెడ్డి జనరల్ ఆస్పత్రిలో ఓ రోగి హల్‌చల్ చేశాడు. సీజర్ పట్టుకుని మిగతా రోగులను భయభ్రాంతులకు గురిచేశాడు. ఈ ఘటన బుధవారం తెల్లవారుజామున జరిగింది. ఆస్పత్రి సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతానికి చెందిన అవుసుల ప్రమోద్ ఈనెల 12న పురుగుల మందు తాగడంతో జిల్లా ఆస్పత్రికి తీసుకువచ్చారు. అతన్ని ఐసీయూలో అడ్మిట్ చేయగా.. కల్లు లేక పిచ్చిపిచ్చిగా వ్యవహరించడంతో కాళ్లు చేతులు కట్టేసి చికిత్స అందిస్తున్నారు. బుధవారం తెల్లవారుజామున ఐసీయూలో కట్లు విప్పుకొని అక్కడ ఉన్న సీజర్ పట్టుకొని అందరిని బెదిరిస్తూ ఐసీయూ నుంచి డెలివరీ చేసే రూం, లేబర్ రూంలోకి వెళ్లి డోర్ పెట్టుకున్నాడు. అప్రమత్తమైన ఆస్పత్రి సిబ్బంది లేబర్ రూం డోర్ అద్దం పగులగొట్టి లోపలకు ప్రవేశించి అతడిని పట్టుకుని తిరిగి చికిత్స అందిస్తున్నారు.

## మాస్టర్ ప్లాన్' బాధితుడి ఆమరణ దీక్షకు రైతుల మద్దతు




కామారెడ్డి వాయిస్ టుడే జనవరి 15: కామారెడ్డి: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద మాస్టర్ ప్లాన్ బాధితుడు శ్రీకాంత్ రెడ్డి చేపట్టిన ఆమరణ దీక్షకు పలువురు రైతులు బుధవారం మద్దతు తెలిపారు. శ్రీకాంత్ ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ రద్దు చేస్తామని చెప్పి హోల్డ్ లో పెట్టిందన్నారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే ఈ సర్కారైనా వెంటనే మాస్టర్ ప్లాన్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ఉద్యమ సమయంలో తన భూమి ఎక్కడ పోతుందోనని రాములు అనే రైతు ప్రాణం తీసుకున్నాడని, ఇప్పుడు మరోప్రాణం బలికాకుండా నాయకులు చూడాలన్నారు. గతంలో ప్రస్తుతం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తమకు హామీ ఇచ్చారని, ఆ హామీని నిలబెట్టుకునేలా కృషి చేయాలని కోరారు.



## తహసీల్దార్ , మండల వ్యవసాయ అధికారి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ మండల పరిషత్ అధికారులు ప్రభుత్వ పథకాలకు పై సమీక్ష

కామారెడ్డి వాయిస్ టుడే జనవరి 15: బిబిపేట్ మండలం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం యందు పంచాయితీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్లు , కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా పథకాల దరఖాస్తుల పరిశీలన పై శిక్షణ ఇవ్వడం జరిగినది. ఇట్టి శిక్షణ కార్యక్రమం మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల తహసీల్దార్ , మండల వ్యవసాయ అధికారి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ మరియు మండల పరిషత్ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# రోడ్డు భద్రతపై ఆటో డ్రైవర్లు అవగాహన కలిగి ఉండాలి



వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్ 15 : ప్రయాణాల సమయంలో రోడ్డు భద్రతపై అటు డ్రైవర్లు అవగాహన కలిగి ఉండాలని రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో సేఫ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా మోటార్ వాహన తనిఖీ అధికారి వంశీధర్ సహాయక వాహన తనిఖీ అధికారి పృథ్వి రాజ్ వర్మ లు ఆధ్వర్యంలో బుధవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఆటో యూనియన్ డ్రైవర్లకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వాహన తనిఖీ అధికారి వంశీధర్ సహాయక వాహన తనిఖీ అధికారి పృథ్వి రాజు వర్మ లు మాట్లాడుతూ హెల్మెట్‌లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుం డా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, సీటు బెల్టు ఉపయోగించకపోవడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు. ఎల్లారెడ్డిపేటలో గత 30 సంవత్సరాలుగా అటు యూనియన్ నిర్వహిస్తున్నారని సుమారు 200 ఆటోల వరకు ఉన్నాయని ట్రాఫిక్ నిబంధన ప్రకారమే ప్రయాణికులను ఎక్కించుకోవాలని ఎక్కువమందిని ఎక్కించుకోకూడదని వారు సూచించారు. కానిస్టేబుల్ ప్రశాంత్ .సంజన మోటార్ డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులు కట్టెల బాబు, ఆటో యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు కట్టెల బాలయ్య, ఆటో యూనియన్ ప్రతినిధులు నర్రా మల్లారెడ్డి, గడ్డం శ్రీనివాస్, పాముల భాస్కర్ గౌడ్, కదిరే చంద్రయ్య, కంచర్ల మల్లారెడ్డి, సోమారపు అంజయ్య, రేండ్ల దేవయ్య, లింబాద్రి, ఎస్.కె అబ్దుల్ హుస్సేను, ముష్కం శ్రీనివాస్, పర్షరాములు గౌడ్, ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## మాస్టర్ ప్లాన్' బాధితుడి దీక్ష విరమణ

కామారెడ్డి వాయిస్ టుడే జనవరి 15: ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ రద్దు చేసి జీవో ఇచ్చేలా ఉద్యమాన్ని తీవ్రతరం చేయడానికి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని మాస్టర్ ప్లాన్ బాధిత రైతులు తెలిపారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం వద్ద శ్రీకాంత్ రెడ్డి చేపట్టిన ఆమరణ దీక్షకు మద్దతు తెలిపారు. అనంతరం రైతులు పలు అంశాలపై చర్చించారు. మూడు రోజులుగా ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడం, శ్రీకాంత్ రెడ్డి ఆరోగ్యం క్షిణిస్తుండడంతో నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. మాస్టర్ ప్లాన్ రద్దు జీవోపై కామారెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యేలతో పాటు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీలను కలుస్తామన్నారు. అప్పటికీ స్పందన రాకపోతే ఈ నెల 19 నుంచి 26 వరకు రోజుకొక గ్రామంలో రైతులంతా సమావేశమై భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. గతంలో కంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని చెప్పారు.



## ముళ్ల పొదలను తొలగించండి

కామారెడ్డి వాయిస్ టుడే జనవరి 15: రాజంపేట 10వ వార్డులో ఉన్న మహిళా సమైక్య భవన పరిసర ప్రాంతాలలో పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలను గ్రామపంచాయతీ సిబ్బంది తొలగించాలని మహిళా సమైక్య సభ్యులు కోరుతున్నారు. కొంతకాలంగా భవనం చుట్టూ పెద్ద ఎత్తున ముళ్లపొదలు, పిచ్చి మొక్కలు మొలసి పాములు సంచరిస్తున్నాయని వాపోతున్నారు. వెంటనే జీపీ సిబ్బంది ముళ్ల పొదలను తొలగించాలని విన్నవిస్తున్నారు.



## దివ్యాంగులకు ఆర్థిక సాయం

కామారెడ్డి వాయిస్ టుడే జనవరి 15: జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారి సూచన మేరకు స్టేట్ ఎంసి సభ్యులు సంజీవరెడ్డి సహకారంతో గాండ్ల రాజేంద్రప్రసాద్ కు కామారెడ్డి చిన్న కసాబ్ గల్లి లో ఉన్న దివ్యాంగుడు 5,000 రూపాయలు ఆర్థిక సహాయము జిల్లా చైర్మన్ రాజన్న స్టేట్ ఎంసి సభ్యులు సంజీవ రెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్ . నాగరాజ్ గౌడ్ ,జిల్లా సెక్రెటరీ రఘుకుమార్ జిల్లా కరస్పాండెంట్ డాక్టర్ పి వి నరసింహం పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు




భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : లక్ష్మీదేవిపల్లి మండలం లాలు తండా పంచాయతీ నందు సిపిఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు. అనంతరం విజేతలకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడటంలో సిపిఐ పార్టీ ఎల్లప్పుడు ముందుంటుందని తెలిపారు. ముత్యాల ముగ్గులు, సంక్రాంతి పండుగ ద్వారా మన సంప్రదాయాలను పునరుద్ధరించడంతో పాటు ప్రజల మధ్య ఆనందం పంచేందుకు ఈ పోటీలు దోహదపడతాయని తెలిపారు. మహిళల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయడంలో ముగ్గుల పోటీలు కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, జిల్లా సమితి సభ్యుడు వంగా వెంకట్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సపవత్ రవి, వాంకుడోత్ భీముడు, మాలోత్ నరసింహ, రవి, సక్రు, శ్రీను, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాతి పండగ సందర్బంగా బూర్గుల గ్రామ ప్రజల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్



వాయిస్ టుడే /షాద్ నగర్ /జనవరి 15: రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం బూర్గుల గ్రామంలో గత ఐదు రోజులుగా కొనసాగుతున్న క్రికెట్ పోటీలను,గ్రామస్తులు తిలకించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని క్రికెట్ పోటీలను నిర్వహించడం హర్షదాయకమని అన్నారు.అన్ని వర్గాల ప్రజలు తమకి ఇష్టమైన క్రీడారంగంలో రాణించేందుకు ఆసక్తి చూపాలని గ్రామస్థులు అన్నారు.క్రీడల ప్రయోజనాలపై నేటి తరం యువకులకు అవగాహన ఉండాలని, చెడు వ్యసనాలకు బానిసలు అవ్వకుండా సమాజంలో బ్రతుకాలని చెప్పారు.ప్రత్యేక గుర్తింపు పొందే విధంగా తమకు ఆసక్తిగల రంగంలో రాణించాలని కోరారు. టోర్నమెంట్ లో ఉత్తమ ప్రతిభను చూపిన క్రీడాకారులను అభినందించారు.అలాగే క్రీడాల వల్ల ఐక్యమత్యం పెంపొందుతుందని క్రీడాల వల్లన మానసిక ఉల్లాసం మెరుగు పడుతుందని తెలిపారు.మొదటి బహుమతి సన్ రైజెస్ హైదరాబాద్ కెప్టెన్, అలిముద్దీన్,రెండవ బహుమతి, అర్ సి బి, కెప్టెన్ మాచారం రాజు గౌడ్, గెలుచుకున్నారు. కెప్టెన్ అలిముద్దీన్ మాట్లాడుతూ టీం లో ఉన్న ప్రతి ఒక్కరు కష్టపడితేనే టీం గెలుస్తుంది అని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో స్పాన్సర్ చేసిన, చిల్కమర్రి మాజీ డిప్యూటీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ మాచారం వెంకటయ్య గౌడ్,మాజీ ఎంపీటీసీ, పోచయ్య, మాజీ సర్పంచ్, పరుశరామ్, సత్యనారాయణ గౌడ్,నేరళ్లచెరువు భూపాల్, కాశిరెడ్డిగూడెం ద్యాగ మల్లేష్,ఆర్గనైజర్స్ , మల్లేష్,చింటూ,రాజు, అలిముద్దీన్ దితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో క్రీడాకారులు,గ్రామా పెద్దలు పి జగన్,పి ఆంజనేయులు, ఎల్ పెంటయ్య,కే కృష్ణయ్య, సి రాజశేఖర్ రెడ్డి, పాల్గొన్నారు.

## తండ్రి సౌదీలో కుమారుడు ఆసుపత్రిలో బోన్ మారో మార్పిడి దాతనుసౌదీ నుంచి రప్పించాలని కుటుంబ సభ్యుల వినతి



జగిత్యాల్.. వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 15: జగిత్యాల్ పట్టణంలోనీ 29వ వార్డ్ కు చెందిన కుక్కల చిన్న భీమయ్య వీసా గడువు ముగిసిసౌదీ అరేబియాలోని దమ్మామ్ లో అక్రమ నివాసిగా చిక్కుపోయాడు. అతని కుమారుడు సునీల్ బోన్ మారో (ఎముక మూలుగు) వ్యాధితో ఆసుపత్రి పాలయ్యాడు. బోన్ మారో మార్పిడి చికిత్సకు దాతగా భీమయ్యను సౌదీ నుంచి రప్పించాలని అతని భార్య గంగ లక్ష్మి కాంగ్రెస్ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి సహాయంతో సీఎం ఏ.రేవంత్ రెడ్డికి మెయిల్ ద్వారా వినతిపత్రం పంపించారు. చికిత్సకు కావలసిన డబ్బు కోసం తమ ఇల్లు అమ్మడానికి కూడా భీమయ్య ఇండియాకు రావలసిన అవసరం ఉన్నదని ఆమె అన్నారు. సౌదీ లో ఉన్న సామజిక సేవకులు గాజుల నరేష్ స్థానిక అధికారులతో పాటు రియాద్ లో ఉన్న ఇండియన్ ఎంబసీ తో సమన్వయం చేస్తున్నారు.



## యువత ఆధ్వర్యంలో బస్వాపూర్‌లో వాలీ బాల్ పోటీలు

వాయిస్ టుడే ప్రతినిధి(హుస్నాబాద్)జనవరి15: సిద్దిపేట జిల్లా కోహెడ మండలం బస్వాపూర్ గ్రామం లో సంక్రాతి సంబరాల్లో భాగంగా యువత ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలు రసవత్తరంగా జరుగుచున్నవి ఈ క్రీడలకు ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ గీతాంజలి శ్రీనివాస్ హుస్నాబాద్ సీనియర్ రిపోర్టర్ సత్యనారాయణ గౌడ్ 10టీవీ రిపోర్టర్ వేముల నరేష్ కాంగ్రెస్ నాయకులు బూర్గుల శ్రీనివాస్ గౌడ్ తాటిపాముల సత్యం రాష్ట్ర జూడో క్రీడాకారుడు చామంతుల భరత్ మంకాల శ్యామ్ గుమ్మడి సన్నీ ఎంపైర్ దండబోయిన రాజు క్రీడాకారులు క్రీడా భిమానులు తదితరులు పాల్గొన్నారు.